

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 122 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 8 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



## మరో బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ

- తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు
- వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో రాబోయే మూడు రోజులు వర్షాలు, గాలివానలు కురిసే అవకాశం
- మంగళవారం, బుధవారం వర్షాల తీవ్రత మరింతగా పెరగనుంది
- తక్కువ ఎత్తున్న ప్రాంతాల్లో నీరు నిలిచిపోవచ్చు
- వాగులు, చెరువులు పొంగిపొర్లే ప్రమాదం

హైదరాబాద్

తెలంగాణ లేటెస్ట్ వెదర్ అప్ డేట్ వచ్చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం క్రమంగా పెరుగుతుండడంతో.. రాబోయే మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం తుఫాన్ బలహీనంగా ఉన్నప్పటికీ.. సోమవారం నుంచి దాని ప్రభావం పెరుగుతుందని.. మంగళ, బుధ వారాల్లో.. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, బలమైన గాలులు ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్‌తో పాటు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి - మిగతా3లో

# పదేళ్లుగా రాష్ట్రాన్ని దోచుకున్నారు



- కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారు..
- ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత బహిరంగ సభ
- బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టం కాకుండా.. బీజేపీ నాయకులు ఆపుతున్నారు
- బీజేపీ నాయకులు దేవుడి పేరిట ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళు
- సాక్షాత్తూ కవిత ఈ దోపిడీని బయట పెట్టారు
- వాటాల్లో తేడాలు రావడంతో కవిత పార్టీ నుంచి బయట పడ్డారు

కామారెడ్డి

జిల్లా కేంద్రంలో ఐదుగురు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పర్యటించారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. ఈ మేరకు ఇందిరాగాంధీ స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాలను సందర్శించారు. బీసీ డిక్లరేషన్ సభకు ఇందిరా గాంధీ స్టేడియం స్థలం సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా డిగ్రీ కళాశాల మైదానం పరిశీలించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సభా స్థలాన్ని ఫైనల్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాలకు కామారెడ్డిలో చాలా నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద పరిశీలనకు - మిగతా3లో



## పదేళ్లుగా ఈసీ 'ఓటు చోరులను' కాపాడుతూ వస్తోంది

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టింది
- అప్పట్లో దీనివల్ల వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కులు కోల్పోయారు.
- ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడటమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పని చేస్తోంది



## బిహార్‌లో అంతర్గత కలహాలపై భాజపా దృష్టి

- ఆ తర్వాతే సీట్ల సర్దుబాట్లు..!
- "పార్టీ సీనియర్ నాయకత్వంలో అభిప్రాయభేదాలు
- గతంలో ఉన్నా.. ఎన్నికల ముందు అవి సర్దుకునేవి.
- కార్యకర్తలు, మద్దతుదారులు.. ఓటర్లకు తాము అంతా కలిసి ఉన్నట్లు చూపించాలని హితవు





## 9న పంజాబ్‌కు ప్రధాని మోదీ.. వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన

- వరద బాధిత రైతులతో ఆయన నేరుగా సమావేశమై వారి కష్టనష్టాలను తెలుసుకుంటారు
- వారికి సహాయం చేయడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటారు
- పలు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 500 మందికి పైగా జనం ప్రాణాలు కోల్పోయారు

## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు ఎవరికి?

- ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని పార్టీలు ఈ అంశంపై ఒక నిర్ణయానికి రావడం, తమ మద్దతు ప్రకటించడం జరిగాయి.
- బీఆర్ఎస్ పార్టీ ఎవరికి మద్దతు ఇస్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న
- బీఆర్ఎస్ పార్టీ మాత్రం తన స్టాండ్ ఏంటన్నది చెప్పడం లేదు
- ఉప రాష్ట్రపతి అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కొన్ని షరతులు పెట్టారు.




హైదరాబాద్

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎవరికి మద్దతు ఇస్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని పార్టీలు ఈ అంశంపై ఒక నిర్ణయానికి రావడం, తమ మద్దతు ప్రకటించడం జరిగాయి. అయితే, బీఆర్ఎస్ పార్టీ మాత్రం తన స్టాండ్ ఏంటన్నది చెప్పడం లేదు. ఇప్పుడిది తెలంగాణలో చర్చనీయాంశమైంది. ఉప రాష్ట్రపతి అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కొన్ని షరతులు పెట్టారు. ఇది రాష్ట్ర రైతుల సమస్యలతో ముడిపడి ఉందన్న కేటీఆర్.. - మిగతా3లో



## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

- 800 డ్రోన్‌లు, క్షిపణులతో ఎటాక్
- యుద్ధం మొదలు ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి
- అంతేగాక తొలిసారి ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది
- ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇన్హాత్ ఈ దాడులను ధ్రువీకరించారు

## తెలంగాణలో శాంతియుతంగా వినాయక నిమజ్జనాలు

- వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగియడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం
- తొమ్మిది రోజులపాటు భక్తులు గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఘన వీడ్కోలు పలికారు.
- గణేశ్ శోభాయాత్ర ప్రశాంతంగా సాగడంలో అహర్నిశలు పనిచేసిన పోలీసు, సిబ్బందికి భక్తులు అందరికీ అభినందనలు



హైదరాబాద్

హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగియడంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం కార్యాలయ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. తొమ్మిది రోజులపాటు భక్తులు గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఘన వీడ్కోలు పలికారని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తొమ్మిది రోజులపాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, అత్యంత భక్తి శ్రద్ధలతో గణేశ్ శోభాయాత్ర ప్రశాంతంగా సాగడంలో అహర్నిశలు పనిచేసిన పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, రవాణా, పంచాయతీ రాజ్ ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి, ఉత్సవ కమిటీల సభ్యులు, మండపాల నిర్వాహకులు, క్రేన్ ఆపరేటర్లు, భక్తులు అందరికీ అభినందనలు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. హైదరాబాద్ నగరంలో లక్షలాది గణేశ్ విగ్రహాలు క్రమపద్ధతిలో నిర్దేశిత సమయానికి ట్యాంక్‌బండ్‌తో సహా మిగతా అన్ని ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా సాగడానికి సహకరించిన ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## జపాన్ ప్రధాని ఇషిబా రాజీనామా

- పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- ముఖ్యంగా జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి
- పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికల నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమోక్రటిక్ పార్టీ సెప్టెంబర్ 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది.



# బిహార్‌లో అంతర్గత కలహాలపై భాజపా దృష్టి



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిహార్‌లో భాజపా అంతర్గత పరిస్థితిని చక్కదిద్దడంపై దృష్టి సారించింది. ఆ తర్వాత మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాట్లు చేసుకోవాలని భావిస్తోంది. దీర్ఘకాలంగా జేడీయూ నేత నీతీశ్ కుమారు సీఎంగా ఉండటంతో.. రాష్ట్రంలో సహజంగా నెలకొన్న వ్యతిరేకత కూడా కమలం పార్టీకి ఇబ్బందిగా మారింది.

గత వారం దిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తో రాష్ట్ర నాయకులు ఈ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అంతర్గత కుమ్ములాటలు ముగించడానికి ఆయన సూచనలు చేశారు. "పార్టీ సీనియర్ నాయకత్వంలో అభిప్రాయభేదాలు నెలకొన్నాయి. గతంలో ఉన్నా.. ఎన్నికల ముందు అవి సర్దుకునేవి. మాజీ డిప్యూటీ సీఎం సుశీల్ కుమార్ మోదీ జీవించి ఉన్నప్పుడు ఎన్నికల వేళ ఆయన మాటను అందరూ ఆమోదించేవారు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలోని పార్టీ నాయకత్వం వారి వ్యక్తిగత అజెండాతో నడుస్తోంది" ఓ సీనియర్‌నాయకుడు అమిత్‌షాకు ఫిర్యాదు చేశారు. బిహార్ గత ఎన్నికల్లో భాజపా 80 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఈ సారి తమ సీట్లలో కొన్నింటిని మిత్రపక్షాలతో ఇచ్చిపుచ్చుకోవాలని బావిస్తోంది. ఇక ప్రజా వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వకూడదని భావిస్తోంది. మరోవైపు నేతల ఫిర్యాదులు విన్న అమిత్‌షా పార్టీ, కూటమిలో ఐక్యత ఉండాలన్నారు. కార్యకర్తలు, మద్దతుదారులు.. ఓటర్లకు తాము అంతా కలిసి ఉన్నట్లు చూపించాలని హితవు పలికారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం బ్లూ ప్రింట్‌ను అమిత్ షా నేతలకు ఇచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బూత్ స్థాయిలో ఎన్డీయేను బలోపేతం చేయాలని చెప్పారు. ప్రతి పంచాయతీ నాయకుడు కనీసం 50 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించాలని.. భవిష్యత్తులో ఏమి చేస్తారో వెల్లడించాలని చెప్పారు.

ఆరు రాష్ట్రాలకు చెందిన పార్టీ ఇన్‌ఛార్జ్‌లు బిహార్‌లోనే ఉంటూ వ్యూహాలను అమలు చేయనున్నారు. ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, గుజరాత్, తెలంగాణ, మహారాష్ట్ర, మణిపూర్ నుంచి వీరు రానున్నారు. అలానే ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళా నేతలు కూడా 10వ తేదీన బిహార్ చేరుకొని.. రాష్ట్రంలో ప్రజలను కలుస్తారని చెప్పారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర భాజపా ప్రతినిధి ప్రేమ్ రంజన్ వెల్లడించారు.

# 9న పంజాబ్‌కు ప్రధాని మోదీ.. వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన

**చండీగఢ్:** పంజాబ్‌ను ఇటీవల వరదలు చుట్టుముట్టాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 9న ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌ను సందర్శించి, వరద పరిస్థితిని, సహాయక చర్యలను సమీక్షించనున్నారు. ఈ పర్యటనలో ఆయన వరద బాధితులతో, రైతులతో నేరుగా మాట్లాడతారని బీజేపీ పంజాబ్ యూనిట్ 'ఎక్స్' (ట్విట్టర్)లో తెలిపింది.

**ప్రధాని మోదీ గురుదాస్‌పూర్ పర్యటన**

'ఎక్స్' పోస్ట్‌లో బీజేపీ.. 'ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 9న పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌కు వస్తున్నారు. వరద బాధిత రైతులతో ఆయన నేరుగా సమావేశమై వారి కష్టనష్టాలను తెలుసుకుంటారు. వారికి సహాయం చేయడానికి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటారు' అని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా బీజేపీ ప్రభుత్వం పంజాబ్ ప్రజలకు అండగా ఉంటుందని, ఈ క్లిష్ట సమయంలో సహాయాన్ని అందిస్తుందని పోస్ట్‌లో వివరించారు.

**పంజాబ్‌లో వరదలు**

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఇటీవల ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 500 మందికి పైగా జనం ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిని సమీక్షించేందుకు ప్రధాని మోదీ పంజాబ్‌తో పాటు జమ్ము కశ్మీర్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లను సందర్శించనున్నారు. పంజాబ్‌లోని 23 జిల్లాల్లో సుమారు 1,650 గ్రామాలు నీటి మునిగాయి. దాదాపు 1.75 లక్షల ఎకరాల వ్యవసాయ భూములు, ముఖ్యంగా వరి పంట దెబ్బతింది. బియాస్, సట్లజ్, రావి, ఘగ్గర్ నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. భాక్రా, పాంగ్, రంజిత్






సాగర్ వంటి ప్రధాన ఆనకట్టల నుంచి నీటిని నియంత్రించి విడుదల చేయడం వల్ల సంక్షోభం మరింత తీవ్రమైంది. గురుదాస్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 1.45 లక్షల మంది ప్రజలు వరదలకు ప్రభావితమయ్యారు. అలాగే అమృత్‌సర్, ఫిరోజ్‌పూర్, ఫాజిల్కా జిల్లాలు కూడా ప్రభావితమయ్యాయి. పంజాబ్‌లో ఇప్పటివరకు 37 మంది మరణించగా, ముగ్గురు గల్లంతయ్యారు. సైన్యం, వైమానిక దళం, బీఎస్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ దళాలు సహాయక చర్యలను వేగవంతం చేశాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, సెప్టెంబర్ 7 వరకు అన్ని విద్యా సంస్థలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గత కొన్ని రోజులుగా పంజాబ్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వేలాది ఇళ్లలోకి నీరు చేరింది. రవాణా వ్యవస్థను స్తంభించిపోయింది. గత నెల రోజులుగా సంభవిస్తున్న వరదల కారణంగా 46 మంది ప్రాణాలు కోల్పోయారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఆదివారం రాబోయే రెండు రోజులలో పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది

## కరేబియన్ సముద్రంపై యుద్ధమేఘాలు.. వెనుజువెలా ఆక్రమణకు అమెరికా సిద్ధం..!

ఏడు యుద్ధాలను ఆపినట్లు పదేపదే చెప్పుకొంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా ఓ కొత్త యుద్ధానికి తెరతీస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా కరేబియన్ సముద్రంలో భారీ యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించారు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న దేశం చుట్టూ ఇవి సమయం కోసం ఎదురు చూస్తూ కాచుకు కూర్చొన్నాయి. దీంతో కరేబియన్ జలాలపై యుద్ధమేఘాలు కమ్ముకొన్నాయి. ఏ క్షణమైనా అమెరికా దళాలు వెనుజువెలాలో చొరబడొచ్చని ప్రచారం జరుగుతోంది. వెనుజువెలా ముఠాల నుంచి మాదకద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటి నుంచి చెబుతున్నారు. తాజాగా ఆ ముఠాలను అంతం చేసేందుకు సైనికదళాలను రంగంలోకి దింపారు. ఈ ముఠాలతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ కార్యవర్గం ఇప్పటికే తీవ్ర ఆరోపణలు చేసింది. ఆయన్ను పట్టించే సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.430 కోట్లు) బహుమతి ప్రకటించింది. ఇటీవలే మదురో సర్కారు ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని ట్రంప్ స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరించారు. మదురో ఎన్నికను అమెరికా గుర్తించడంలేదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవెట్ వెల్లడించారు. దీంతో అక్కడ ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం కూడా ట్రంప్ కార్యవర్గానికి ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం మాదకద్రవ్యాల ముఠాల కోసం యుద్ధం స్థాయిలో అమెరికా (%ఖూూా%) బలగాలను మోహరించింది. మొత్తం ఎనిమిది వార్‌షిప్‌లను అక్కడకు పంపింది. ది ఇవో జిమా యాంఫిబియస్ రెడీగ్రూప్‌లోని యూఎస్ఎస్ శాన్ ఆంటోనియో, యూఎస్ఎస్ ఇవో జిమా, యూఎస్ఎస్ ఫోర్ట్ లాడర్‌డేల్ నౌకలు 4,500 మంది సైనికులతో కరేబియన్ సముద్రంలోకి వెళ్లాయి. 22వ మెరైన్ యూనిట్ కమాండోలు 2,200 మంది వీరిలో ఉన్నారు. ఏవీ-8బీ హారియర్ అటాక్ ఎయిర్ క్రాఫ్ట్, గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్లైన యూఎస్ఎస్ జాసన్ డున్హమ్, యూఎస్ఎస్ గ్రేవ్లీ దక్షిణ కరేబియన్‌లో మోహరించాయి. తూర్పు పసిఫిక్‌లో యూఎస్ఎస్ శాంప్సన్ త్వరలో వచ్చి చేరనుంది. ఒక్కో డెస్ట్రాయర్‌లో 90 క్షిపణులు ఉంటాయి. గైడెడ్ మిసైల్



క్రూయిజర్ యూఎస్ఎస్ లేక్ ఎరి, మిన్నియాపోలీస్ సెయింట్ పాల్ కూడా వెనుజువెలాపై గురిపెట్టి ఉన్నాయి. శుక్రవారం రాత్రి 10 ఎఫ్-35 ఫైటర్ జెట్‌లను ప్యూర్టోరికోలో మోహరించింది. పెద్ద సంఖ్యలో పీ-8 నిఘా విమానాలను రంగంలోకి దించింది. ఇటీవలే డ్రగ్స్ బోటు అంటూ ఓ పడవను అమెరికా దళాలు ముంచేశాయి. దీంతో 11 మంది మరణించారు. అమెరికా మోహరింపులను మదురో తప్పుపట్టారు. గత 100 ఏళ్లలో తమ దేశం ఎదుర్కొన్న అతిపెద్ద ముప్పుగా దానిని వర్ణించారు. 8 నౌకల్లో 1200 క్షిపణులను తమపై గురిపెట్టారని ఆరోపించారు. వెనుజువెలా నుంచి మాదకద్రవ్యాల ముఠాలు పనిచేస్తున్నాయన్న ట్రంప్ ఆరోపణలు వాస్తవమే. దళాలకు దొరికినప్పుడు సముద్రంలో పారబోసే కొకైన్ దెబ్బకు అక్కడి షార్క్ చేపల్లో కూడా దాని ఆనవాళ్లుంటున్నాయంటే అక్రమ రవాణ స్థాయిని అర్థం చేసుకోవచ్చు. కానీ, డ్రగ్స్‌ను సముద్రంలో పట్టుకొని.. నిందితులను అరెస్టు చేయడానికి ఇంత భారీ సంఖ్యలో యుద్ధనౌకలు, ఫైటర్‌జెట్‌లు అవసరమా? అన్నదే సందేహాస్పదం. వాస్తవానికి ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు వెనుజువెలాలో ఉన్నట్లు నిర్ధరణ అయింది. స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ లెక్కల ప్రకారం 2021 నాటికి ఈ దేశంలో 48 వేల మిలియన్ టన్నుల చమురును గుర్తించారు. ఇవి సౌదీలో నిల్వల కంటే అధికం. ప్రపంచ చమురులో 17శాతానికి సమానం. కానీ, ప్రపంచ చమురు వ్యాపారంలో ఈ దేశం వాటా కేవలం 0.8శాతమే. అమెరికా (%ఖూూా%) అక్కడి ప్రభుత్వ రంగ కంపెనీ పెట్రోలియస్ డె వెనుజువెలా ఎస్ఏపై ఆంక్షలు విధించడమే దీనికి కారణం. అగ్రరాజ్యంతో పాటు కెనడా, ఐరోపా సమాఖ్య తదితర దేశాలు కలిసి 350 ఆంక్షలు విధించాయి.

**ఎప్పటి నుంచో ట్రంప్ కన్ను..**

ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 'వెనుజువెలాలో చమురు రిజర్వులను అమెరికా స్వాధీనం చేసుకోవాలి'అని అన్నారు. 2017లో ఓ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుజువెలాపై ఎందుకు యుద్ధం చేయడంలేదని ప్రశ్నించారు. "వాళ్ల వద్ద చాలా చమురు ఉంది. భౌగోళికంగా మనకు చాలా దగ్గర" అని వ్యాఖ్యానించారు. గతంలో కూడా మదురో సర్కారును కూల్చేందుకు ట్రంప్ ప్రయత్నించారు. 2023లో ఉత్తరకరోలినా రిపబ్లికన్ పార్టీ సభలో ప్రసంగిస్తూ "నేను గతంలో పదవిని వీడే సమయానికి వెనుజువెలా కుప్పకూలడానికి సిద్ధంగా ఉంది. మేము దానిని ఆక్రమించుకొనే వాళ్లం. దాని చమురు మొత్తాన్ని తీసుకొనే వాళ్లం. ఇప్పుడు దాని నుంచే చమురు కొంటున్నాం" అని పేర్కొన్నారు. ట్రంప్ మనసులో ఈ ఆలోచన ఎప్పటి నుంచో ఉందనడానికి ఇదే నిదర్శనంగా నిలిచింది. అప్పట్లో అమెరికా ఎన్ఎస్ఏ హెచ్.ఆర్. మెక్‌మాస్టర్ సహా పలువురు మంత్రులు ట్రంప్ ఆలోచనను వ్యతిరేకించారు.

**భారీగా చైనా పెట్టుబడులు..!**

మరోవైపు చైనా మాత్రం అమెరికా ఆంక్షలకు భయపడకుండా వెనుజువెలాలో 212 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఆ దేశం ఉత్పత్తి చేసే చమురులో 90 శాతం బీజింగ్ కొనుగోలు చేస్తోంది. చమురు క్షేత్రాల అభివృద్ధికి 2026లో మరో బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. 2007 నుంచి చమురుకు రుణ ఒప్పందాలు చేసుకొని.. 50 బిలియన్ డాలర్లు ఇచ్చింది. భారత్ ఈ దేశం నుంచి కొన్నేళ్లు చమురు కొన్నా.. ఆంక్షలకు భయపడి బాగా తగ్గించేసింది. అమెరికాతో పోలిస్తే వెనుజువెలా సైన్యం చాలా చిన్నది. 1,23,000 మంది సైనికులు, 8,000 మంది రిజర్విస్టులు, 2,20,000 మంది పౌర సైన్యం ఉంది. అమెరికాతో 80లక్షల మంది పౌరులను సిద్ధం చేస్తానంటూ మదురో ఇటీవలే ప్రకటించారు. కానీ, ఇది సాధ్యమయ్యేపనికాదు. సుఖోయ్-30, 1980ల నాటి ఎఫ్-16, ఇరాన్ డ్రోన్లు ఉన్నాయి.

## పదేళ్లుగా ఈసీ 'ఓటు చోరులను' కాపాడుతూ వస్తోంది



**దిల్లీ:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల కమిషన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా ఈసీ ఓటు చోరులను కాపాడుతూ వస్తూ.. కీలక సమాచారాన్ని దాచి పెట్టిందని విమర్శించారు. 2023లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నుంచి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలకమైన డేటాను ఇప్పటికీ ఎన్నికల కమిషన్ బయటపెట్టలేదని అన్నారు. మే 2023 కర్ణాటక ఎన్నికలకు ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టిందని ఖర్గే పేర్కొన్నారు. అప్పట్లో దీనివల్ల వేలమంది ఓటర్లు తమ ఓటు హక్కులు కోల్పోయారన్నారు. ఓటర్లను మోసం చేయడానికి జరిగిన భారీ ప్రయత్నానికి స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కీలక విషయాలను దాచిపెట్టి.. ఓట్ల చోరీ వెనక ఉన్న వారిని ఈసీ సమర్థంగా రక్షించిందన్నారు. ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడటమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పని చేస్తోందన్నారు. అందుకు చట్టాలను మార్చడానికి కూడా వెనకాడట్లేదన్నారు. నాడు కర్ణాటకలో చేసిన విధంగా ప్రస్తుతం బిహార్‌లోనూ ఓటు చోరీకి పాల్పడడానికి కేంద్రం, ఈసీ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. కేంద్రం చేస్తున్న కుట్రలో భాగంగానే ప్రస్తుతం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఎన్డీయే ప్రభుత్వం ఓట్ల చోరీ చేసిందని.. బిహార్‌లో మాత్రం భాజపా, ఈసీని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని అన్నారు. త్వరలో ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా బిహార్‌లో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర' దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందన్నారు.

## బీజేపీ ఎంపీల వర్క్ షాప్.. ఆసక్తికర సంఘటన

**న్యూఢిల్లీ :** ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనుంది. ఆ క్రమంలో భారతీయ జనతా పార్టీ.. తన ఎంపీలతో రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిస్తోంది. ఈ వర్క్ షాప్ ఆదివారం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ వర్క్ షాప్‌లో ప్రధాని నరేంద్ర మోదీ.. ఇతర సభ్యులతో కలిసి చివరి వరుసలో కూర్చున్నారు. అందుకు సంబంధించిన ఫొటో వైరల్ అవుతోంది. ఈ వర్క్ షాప్ ప్రారంభం కాగానే.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకు వచ్చిన ప్రధాని మోదీని సభ్యులు ప్రశంసలతో ముంచెత్తారు. ఇక తొలి రోజు ఈ వర్క్ షాప్‌లో 2027 నాటికి అభివృద్ధి దిశగా భారత్.., సోషల్ మీడియాను ఎంపీలు సమర్థవంతంగా వినియోగించడం.. ఈ రెండు ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. అలాగే వ్యవసాయం, రక్షణ, ఇంధనం, విద్య, రైల్వేలు తదితర కమిటీలతో ఈ ఎంపీలు సమావేశం కానున్నారు. ఇక రెండో రోజు సోమవారం.. అంటే సెప్టెంబర్ 8వ తేదీన జరిగే వర్క్ షాప్‌లో ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి ఎంపీలకు శిక్షణ అంశంపై ప్రధానంగా చర్చించనున్నారు. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఈ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సెప్టెంబర్ 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక తేదీని ఖరారు చేసింది. దాంతో ఎన్డీయే నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరు ఖరారు చేసింది. ఇక ప్రతిపక్షం ఇండియా కూటమిలోని పార్టీలు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ ఇద్దరు అభ్యర్థులు దక్షిణ భారతదేశానికి చెందిన వారే కావడం గమనార్హం. సీపీ రాధాకృష్ణన్ తమిళనాడు, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన వారు. అయితే ఈ ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ విజయం సాధిస్తారంటూ ఇప్పటికే ఒక చర్చ అయితే బలంగా సాగుతోంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ఎంపీల సంఖ్య అధికంగా ఉండడమే అందుకు కారణం. ఇక సెప్టెంబర్ 8వ తేదీన జరిగే ఈ ఎన్నికల్లో ఎలక్టోరల్ కాలేజీలోని మొత్తం 786 సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

## జపాన్ ప్రధాని ఇషిబా రాజీనామా

జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో ఇషిబా నుంచి ఈ ప్రకటన వెలువడింది. గతేడాది ఫుమియో కిషిద రాజీనామా తర్వాత అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన షిగెరు ఇషిబా.. అక్టోబర్‌లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ జులైలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్ ఎగువ సభలో అధికార సంకీర్ణ ప్రభుత్వం మెజార్టీని సాధించలేకపోయింది. అంతకుముందు దిగువ సభలోనూ మెజార్టీ కోల్పోయింది. దీంతో స్వపక్ష సభ్యుల నుంచి ప్రధానిపై ఒత్తిడి పెరిగింది.

ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికల నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమోక్రటిక్ పార్టీ సెప్టెంబర్ 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. దీనికి ఆమోదం పొందితే ప్రధానిపై వర్చువల్ అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మీడియా సమావేశం నిర్వహించిన ఇషిబా (%వాష్ట్రఅస్త్రవతీబ ×ంష్ట్రఅమ్ఖ%).. ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి ప్రత్యామ్నాయ నేతను ఎన్నుకునేందుకుగాను ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను మొదలు పెడుతున్నట్లు చెప్పారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి



ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భారీ స్థాయిలో విరుచుకుపడింది. ఏకంగా 800కుపైగా డ్రోన్‌లు క్షిపణులను ప్రయోగించింది. యుద్ధం మొదలు ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి. అంతేగాక తొలిసారి ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇన్హాత్ ఈ దాడులను ధ్రువీకరించారు. ప్రత్యర్థి దేశం 13 క్షిపణులను ప్రయోగించిందన్నారు. 747 డ్రోన్‌లు, నాలుగు క్షిపణులను నేలకూల్చినట్లు తెలిపారు. 54 డ్రోన్‌లు, తొమ్మిది క్షిపణులు కీవ్ సహా దేశవ్యాప్తంగా 37 ప్రాంతాలను తాకినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఒక చిన్నారి సహా ముగ్గురు మృతిచెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. రష్యా దాడుల్లో కీవ్‌లోని మంత్రుల భవనం పాక్షికంగా ధ్వంసమైంది. అందులో ఉక్రెయిన్ మంత్రుల నివాసాలు, కార్యాలయాలు ఉన్నాయి. శత్రుదేశం దాడిలో తొలిసారి ఓ ప్రభుత్వ భవనం దెబ్బతిన్నట్లు ఉక్రెయిన్ ప్రధాని యూలియా స్వైరెదెన్కో తెలిపారు. 'భవనాన్ని పునర్నిర్మించుకోవచ్చు కానీ ప్రాణాలను తిరిగి తీసుకురాలేం కదా' అని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించాలని స్వైరెదెన్కో పిలుపునిచ్చారు. అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. రాజకీయ సంకల్పంతో క్రెమ్లిన్ దుశ్చర్యలను అడ్డుకోవచ్చన్నారు. మరోవైపు కీవ్ సైతం రష్యాకు చెందిన ద్రుజ్బాబా చమురు పైప్‌లైన్‌పై ప్రతీకార దాడులు చేసింది.

# పదేళ్లుగా రాష్ట్రాన్ని దోచుకున్నారు

-మొదటిపేజీ తరువాయి

వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ గురించి మాట్లాడినట్లు గుర్తు చేశారు. బీసీ డిక్లరేషన్ సభకు తానే బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. డిక్లరేషన్ ప్రకటించి ఏడాది పూర్తయిన రోజైన ఈనెల 15న సభ పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డిలోనే భారీ సభకు ప్లాన్ చేసినట్లు స్పష్టం చేశారు. అన్ని వర్గాల నాయకులు బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.

**బండి సంజయ్‌కు సవాల్..**

బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టం కాకుండా.. బీజేపీ నాయకులు ఆపుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీజేపీ నాయకులు దేవుడి పేరిట ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళని విమర్శించారు. తామూ పూజలు చేస్తాం, గుళ్లకు వెళ్తాం.. కానీ దేవుళ్ల పేరిట ఓట్లు అడగమని ఎద్దేవా చేశారు. బీసీల రిజర్వేషన్ వచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బండి సంజయ్ నడవడి, నిర్ణయం బీసీ బిడ్డలాగా లేదని మండిపడ్డారు. తనని



సెక్యూరిటీ కోసం తిరుగుతున్నానని అంటున్న బండి సంజయ్‌కు ఇద్దరం సెక్యూరిటీ వదిలేసి జనంలో తిరుగుదాం రా.. అంటూ సవాల్ విసిరారు. బీసీ బిడ్డగా రిజర్వేషన్లను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు.

**కవిత లిక్కర్ రాణి..**

తాము ప్రకటించిన బీసీ బిల్లుకు(చట్టంగా చేయాలనుకుంటున్న) చట్టబద్ధత చేయించండని బీజేపీ కేంద్ర మంత్రులను మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకుల బాగోతం బయటపెట్టడానికే కామారెడ్డిలో భారీ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంపై శంఖారావం పూరించడానికి.. 15న సమరానికి సిద్ధం కావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆరా తీసే స్థాయిలో సభ జరగాలని సూచించారు. మరోవైపు జిల్లా కోడలు మాజీ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారని ఎద్దేవా చేశారు. పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. సాక్షాత్తూ కవిత ఈ దోపిడీని బయట పెట్టారని గుర్తు చేశారు. వాటాల్లో తేడాలు రావడంతో కవిత పార్టీ నుంచి బయట పడ్డారని విమర్శించారు. కవిత తాము చేసిన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. ఈ విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే సన్మానం చేసే వాళ్లమని పేర్కొన్నారు. కవిత విషయం కూడా కేసీఆర్ ఆడిస్తున్న నాటకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం అంతా దొంగలే.. అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ పిలిస్తే కవిత వెళ్లదా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని రెండేళ్ల కిందట చెప్పానని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేసుకున్నారు.

## చెట్టుపై గంటకు పైగా తలకిందులుగా

# తల్లడిల్లిన గీత కార్మికుడు

ఆ కార్మికులు నిత్యం ప్రమాదాలతోటే సహజీవనం చేస్తుంటారు. కానీ అత్యవసర సమయాల్లో మాత్రం మనిషికి మనిషే తోడు అంటూ ఆ కార్మికులంతా ఐక్యంగా ఉంటారు. ఆపదలో సమయాల్లో దేవుడు మాదిరిగా వ్యవహరిస్తారు. ప్రమాదపుటంచుల్లో కొట్టుమిట్టాడుతున్న తోటి కార్మికుడిని రక్షించి సహాయపడటమే జీవిత పరమార్థమని నిరూపించారు ఆ కార్మికులు. అయితే ఆ కార్మికులు చేసిన సహాయం ఏంటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..! యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలో ఎక్కువ శాతం కల్లు గీత కార్మికులే ఉన్నారు. నిత్యం తాటి చెట్లపై కల్లును గీసి, జీవనోపాధి పొందుతున్నారు గీత కార్మికులు. ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొండూర్ చంద్రయ్య రోజు మాదిరిగానే కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. కిందికి దిగుతుండగా.. ప్రమాదవశాత్తు మోకు జారి తలకిందులయ్యారు. గంటకు పైగా తాటి చెట్టుపై చంద్రయ్య నరకయాతన అనుభవించారు. చెట్టుపై నుంచి గీత కార్మికుడి అర్తనాదాలు వినిపించాయి. ఈ విషయాన్ని తాటి చెట్లు ఎక్కుతున్న తోటి గీత కార్మికులు గమనించారు. తాటి చెట్టుపై తలకిందులుగా వేలాడుతున్న చంద్రయ్యను రక్షించేందుకు కొందరు గీత కార్మికులు యాదయ్య, ఇస్తారి, కృష్ణయ్యలు ఒక్కొక్కరిగా చెట్టెక్కి అరగంటపాటు శ్రమించారు. ఎంతో సాహసంతో తమ ప్రాణాలకు తెగించి చంద్రయ్యను



కాపాడారు. ప్రమాదంలో చంద్రయ్యకు ఎలాంటి గాయాలు కాకుండా తోటి కార్మికులు తాటి చెట్టు నుండి కిందికి దించారు. ప్రాణాలు దక్కించుకున్న చంద్రయ్య సురక్షితంగా కిందుకు దిగి వచ్చాడు. ప్రమాదం అని తెలిసినా.. ఆపదలో ఉన్న తోటి కార్మికుడి ప్రాణాలను కాపాడిన గీత కార్మికులను స్థానికులు అభినందించారు.

# తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది

**సూర్యాపేట :** తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది. మంత్రులకు పాలన చేతకాక పోలీసులను ముందుపెడున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా.. కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు. అర్థం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం. ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో మాపార్టీ సీనియర్ నాయకున్ని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గిండ్రు. చట్టవిరుద్ధంగా పోలీసులు నడుచుకోవద్దని హితవు పలికారు. ఇలాంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించుకోవడం కోసమే




కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడతామన్నారు. కేసులు మాకు కొత్త కావు..

ప్రజా ఉద్యమాలు మొదలైతే.. పోలీసులు కూడా మిమ్మల్ని కాపాడలేరన్నారు. ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవని పేర్కొన్నారు. సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్న.. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పొద్దు. పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చూసుకోవాలన్నారు. ఒకపక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంది. ముందు వాటిపై దృష్టి పెట్టండి. ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడంపై పెడితే బాగుంటుందన్నారు.

## తెలంగాణ హెూం మంత్రి గాఢ నిద్రలో ఉన్నారా..?

# సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన ఆర్ఎస్పీ

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీని ముంబై పోలీసులు సీజ్ చేసిన ఘటనపై ఆర్ఎస్పీ స్పందించారు. తెలంగాణ సీఎం, హెూంమంత్రి గాఢ నిద్రలో ఉన్నారా? అవును ఆయన నిజంగానే గాఢ నిద్రలో ఉన్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. హైదరాబాద్ చర్లపల్లిలో మహారాష్ట్ర పోలీసులు నెలరోజులు నిఘా పెట్టి, రూ. 12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న సీక్రెట్ ఫ్యాక్టరీ గుట్టురట్టు చేసేదాక, తెలంగాణ రాష్ట్ర హెూం మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పోలీసులకు తెలవదంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా తయారైందో ఊహించుకోవచ్చు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ మాఫియాలో మీ కాంగ్రెస్ నాయకుల హస్తం ఉండకపోతే ఇన్ని రోజులు ఈ దందా నిరంతరాయంగా ఎట్ల జరుగుతది? ఇట్లాంటి దేశ, అంతర్జాతీయంగా డ్రగ్స్ సరఫరా జరుగుతుంటే, మీరేమో ప్రతిపక్ష నాయకుల మీద ఫేక్ కేసులు పెట్టే పనిలో ఉన్నారు? నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణ మరో పంజాబ్‌గా మారకముందే, రాజీనామా చేసి పదవి నుండి తప్పుకోండి అని రేవంత్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.



## మరో బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ

-మొదటిపేజీ తరువాయి

కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్ధిపేట, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో గాలివానలు, ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రివేళ బయటకు వెళ్లే వారు, రైతులు, వ్యవసాయ కార్మికులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 8, 9 తేదీలలో వర్షాల తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉండటంతో తక్కువ ఎత్తున్న ప్రాంతాల్లో నీరు నిలిచిపోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైన వైద్య సహాయం, రక్షణ చర్యలు తక్షణం అందేలా రెస్క్యూ టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ముందస్తు చర్యలు చేపడుతోంది.

## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు ఎవరికి ?

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రధాన విపక్ష పార్టీగా ఉన్నప్పటికీ ఎన్‌డీఏ, ఇండియా కూటమి రెండింటికీ అదే దూరం పాటిస్తోందని చెప్పుకొచ్చారు. ఆగస్టు 20న కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రైతులకు 2 లక్ష టన్నుల యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చే కూటమికి మాత్రమే తమ మద్దతు ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే.

తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం 'కృత్రిమంగా' సృష్టించిన సమస్యని కేటీఆర్ ఆరోపించారు. సెప్టెంబర్ 9కు ముందు యూరియా రాష్ట్రానికి రావాలి.. మోదీ ప్రభుత్వం ఇస్తే ఎన్‌డీఏ అభ్యర్థికి, రాహుల్ గాంధీ ఇస్తే ఇండియా అభ్యర్థికి తాము మద్దతిస్తామని కూడా కేటీఆర్ చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ పార్టీలో చర్చలు జరుగుతున్నాయని, ఈ విషయమై ఇంకా ఎవరూ మాతో సంప్రదించలేదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రైతుల హితమే తమకు ప్రధానమని అదే సమయంలో కేటీఆర్ చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి తెలుగు వాసి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి కావడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలుగు గౌరవం' పేరుతో బీఆర్ఎస్ మద్దతివ్వాలని కోరారు. కానీ, కేటీఆర్ దీన్ని తిరస్కరించి, 'రేవంత్ రెడ్డి మూడో తరగతి సీఎం, కాంగ్రెస్ మూడో తరగతి పార్టీ అని విమర్శించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీది కపట ప్రేమని.. అసలు కాంగ్రెస్ బీసీ అభ్యర్థిని ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించారు. ఇక, బీఆర్ఎస్ ను ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో మద్దతు కోరుతారా? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ సూటిగా సమాధానమిచ్చారు. తనను అధిష్టానం ఆదేశిస్తే, తప్పక బీఆర్ఎస్ పార్టీని కోరతానని తేల్చి చెప్పారు. కాగా, బీఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఈ నేపథ్యంలో అసలు బీఆర్ఎస్ పార్టీ ఎవరికైనా మద్దతు ఇస్తుందా.. లేక ఎవరికీ ఇవ్వకుండా మిన్నకుంటుందా అనేది తేలాలి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరుగనున్నాయి.

## ఆకస్మిక తనిఖీతో హల్‌చల్..

## గరిటే చేత పట్టి విద్యార్థులకు

## భోజనం వండిన జిల్లా కలెక్టర్..!

విద్య ద్వారానే సమాజాభివృద్ధి చెందుతుందని నమ్మాడు ఆ అధికారి. వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే చాక్ పీస్ పట్టి పాఠాలు బోధించి.. గరిటే చేత పట్టి విద్యార్థులకు భోజనం వడ్డించారు ఆ జిల్లా పాలనాధికారి. భావి భారత




పౌరులకు అందాల్సిన పౌష్టికాహారాన్ని ఆ అధికారి ఏం చేశాడో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..! ఈయన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి చెందుతుందని నమ్మిన ఆయన విద్యాశాఖపై దృష్టిని సారించారు. ఇందులో భాగంగా యాదాద్రి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే.. విద్యా వ్యవస్థను పటిష్టం చేసే పనిలో పడ్డారు. తరచూ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రతిభను తెలుసుకుంటున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిని సస్పెండ్ చేస్తున్నారు. చదువుల్లో విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మేలుకొలుపు అనే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేపట్టారు. ముఖ్యంగా హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న ఆహారంపై ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రభుత్వ హాస్టళ్ళను ఆకస్మిక తనిఖీ చేస్తూ ఆహార మెనూ పరిశీలిస్తున్నారు. నాణ్యమైన ఆహారం అందించని ఉపాధ్యాయులు, సిబ్బందిపై సస్పెన్షన్ల వేటు కూడా వేశారు. తాజాగా భువనగిరి పట్టణంలోని కేజీబీవీ స్కూల్, కాలేజీ హాస్టల్ ను కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించే కర్రీస్, భోజనాన్ని ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం టమాట, గుడ్డు కర్రీ చేయాలి కదా, ఎందుకు చేయలేదని ఎస్‌వోని ప్రశ్నించారు. అడిగితే గుడ్లు టెండర్ తీసుకున్న వ్యక్తి సరఫరా చేయడం లేదని తెలిపారు. దీంతో సంబంధిత టెండర్‌దారుడికి ఫోన్ చేసిన కలెక్టర్.. ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీలో వసతి సౌకర్యాలు, నాణ్యమైన ఆహారంపై ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో విద్య బోధన, పౌష్టికాహారంపై ఆయన ఆరా తీశారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులకు ఆయన సూచించారు. తల్లితండ్రులు, గురువులకు, జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు.

## విడిపోయి 20 ఏళ్లు.. మరణించిన దోస్త్

## కుటుంబానికి అండగా టెన్త్ బ్యాచ్

**లింగాలగణపురం :** విడిపోయి 20 ఏళ్లు అయినా..స్నేహితుడిని మర్చిపోలేదు..అనారోగ్యంతో మరణిస్తే%ొా%అతని కుటుంబానికి అండగా నిలిచారు టెన్త్ క్లాస్ దోస్తులు. వృత్తిపరంగా ఒక్కొక్కరు ఒక్కోచోట స్థిరపడినా ఇటీవల స్నేహితుడి మరణవార్త తెలుసుకుని చిన్ననాటి



మిత్రులంతా చలించిపోయారు. అందుబాటులో ఉన్న స్నేహితులు చివరి చూపుకోసం అంత్యక్రియలకు హాజరయ్యారు. అకాలమరణంతో స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు అంతా కలిసి తలో చెయ్యి వేసి ఆర్థికసాయం చేశారు. జనగామ జిల్లా లింగాలగణపుం మండలం చీటూరుకు చెందిన నోముల మల్లేశ్ (36) ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. చీటూరు జెడ్పీ?హెచ్?ఎస్?లో మల్లేశ్‌తో పాటు 2006-07 టెన్త్ పూర్తిచేసిన చిన్ననాటి స్నేహితులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. మల్లేశ్ కుమార్తె పేరు మీద రూ.55,000 పోస్టాఫీసులో ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. మృతుడి కుటుంబానికి ఆదివారం స్నేహితులంతా కలిసి డిపాజిట్ పత్రాన్ని అందజేశారు. అకాల మరణం చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి క్లాస్‌మేట్స్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బండ యాదగిరి, బర్ల గణేష్, బండ నాగరాజు, శాగంటి పరశురాములు, సీహెచ్ రాజు, ఎన్ రాజు, పి అశోక్, ఆర్ అరుణ్ ఎమ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## చైనా కండబల ప్రదర్శన

రెండో ప్రపంచ యుద్ధంలోనూ, జపాన్ దురాక్రమణను ప్రతిఘటించటంలోనూ విజయం సాధించి ఎనిమిది దశాబ్దాలవుతున్న సందర్భంగా బుధవారం తియనాన్మెన్ స్క్వేర్‌లో నిర్వహించిన సైనిక పరేడ్‌లో చైనా తన రక్షణ పాటవాన్ని ప్రదర్శించటం కన్నా బలప్రదర్శనకు ప్రాధాన్యమిచ్చింది. వ్యూహాత్మక అణ్వస్త్రాలు తన దగ్గరున్నాయని, ఇక రాబోయేదంతా తన యుగమేనని చాటదల్చుకున్నట్టుంది. 1949లో ప్రజా రిపబ్లిక్‌గా ఏర్పడింది మొదలు ఆ దేశం పదేళ్లపాటు ఏటా ఇలాంటి ఆర్భాటాన్ని ప్రదర్శించేది. ఎందుకో ఆ తర్వాత ఆపి, తిరిగి 1984లో పునరుద్ధరించింది. ప్రస్తుత అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆ పరేడ్‌ను విక్టరీ డే ఉత్సవంగా మార్చారు. ఈ తరహా పరేడ్‌లకు విదేశీ అతిథుల్ని పిలవటం అందరూ పాటించే ఆనవాయితీ. అయితే చైనా ఒక్కసారి 1959లో మాత్రమే దాన్ని పాటించింది. మళ్లీ అరవై ఆరేళ్ల తర్వాత ఇన్నాళ్లకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. వారిద్దరే కాదు... చైనా సన్నిహితులుగా ముద్రపడిన ఇరాన్, పాకిస్తాన్ తదితర దేశాల నుంచి కూడా అధినేతలు హాజరయ్యారు. ఈ పరేడ్‌ల సంప్రదాయం ఎవరు మొదలెట్టారోగానీ ఇందులో ప్రదర్శించేవన్నీ మారణాయుధాలు. ఈసారి పరేడ్‌లో చైనా వంద రకాల మారణాయుధాలను ప్రదర్శించింది. యుద్ధతంత్రాన్ని సమూలంగా మార్చగల ఆయుధాలే అందులో ఎక్కువ. సంప్ర దాయ యుద్ధంలోనూ, కొత్త తరహా యుద్ధంలోనూ తమ దరిదాపుల్లోకి రాగలవారెవరూ లేరని చైనా చెప్పదల్చుకున్నట్టు స్పష్టంగా కనబడుతోంది. పొరుగునున్న తైవాన్ దురాక్రమణకు ఇదొక రిహార్సల్ కావొచ్చన్న అనుమానాలు అందరిలో ఉన్నాయి. తైవాన్ జోలికెళ్తే అమెరికా దాడికొస్తుందన్న సంశయం చైనాకుండేది. కానీ ఉక్రెయిన్‌పై కత్తిగట్టిన పుతిన్ ముందు అమెరికా, పాశ్చాత్య దేశాలు నిస్సహాయులుగా మిగిలిన వైనం చూశాక తానూ తైవాన్‌లో ఆ మాదిరి ప్రయత్నం చేయొచ్చని చైనా భావిస్తూండవచ్చు. ఈ పరేడ్ ద్వారా చైనా దాన్నే చెప్పదల్చుకుందా? పరేడ్‌లు చూసి తమ దేశం శక్తిమంతంగా తయారైందని, శత్రువులు వణుకు తున్నారని సంబరాలు చేసుకునేవారు అన్ని దేశాల్లోనూ కనబడతారు. కానీ క్షణాల్లో భూమండలాన్ని భస్మీపటలం చేయగల శక్తి తమకున్నదని చాటుకోవటంలో ఉండే ఆనందమేమిటో సామాన్యులకు అర్థం కాదు. అణ్వస్త్రాన్ని మొదటగా ఉపయోగించబోమని చైనా మొదటినుంచీ చెబుతోంది. కానీ అది ప్రదర్శించిన అణు జలాంతర్గామి తీరు చూస్తుంటే ఆత్మరక్షణ కాదు... ఎదురుదాడికి చైనా సంసిద్ధమైందన్న అభిప్రాయం కలుగుతుంది. చడీచప్పుడూ లేకుండా, అమెరికా గూఢచర్యానికి దొరకకుండా ఏ ఖండంలోని సాగర జలాల్లోనైనా దాన్ని మోహరించ వచ్చంటున్నారు. నీటి అట్టడుగున ఎంత దూరమైనా దూసుకెళ్లగల డ్రోన్లు, 2000 కిలోమీటర్ల శ్రేణిలోని విమాన వాహక నౌకలను ధ్వంసం చేయగల వైజె%-%21 హైపర్‌సోనిక్ క్షిపణి వగైరాలను పరేడ్‌లో ప్రదర్శించింది. శబ్దవేగం కన్నా పదిరెట్ల వేగం దీని సొంతం. ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియాకు ముప్పు ముంచుకురాగలదన్న అనుమానంతో అమెరికా అతి జాగ్రత్తలు తీసుకునేది. ఇకపై దానికి జపాన్ రక్షణ బాధ్యత అదనం. ఇప్పటికే జపాన్ తీరం పొడవునా టైఫూన్, తోమహాక్, ఎస్ఎం%-%6 క్షిపణుల్ని మోహరించింది. ప్రపంచం గుర్తుపట్టలేనంతగా మారిపోతోంది. జరుగుతున్న పరిణామా లన్నీ ఉద్రిక్తతలను మరిన్ని రెట్లు పెంచేవే. చైనా పరేడ్ కూడా అటువంటిదే. ప్రపంచశాంతికి దోహదపడతామని ఒకపక్క చెబుతూ కండబలాన్ని ప్రదర్శించటం సరికాదన్న స్పృహ కూడా ఆ దేశానికి లేకపోయింది. ఆహ్వానించిన షీ జిన్‌పింగ్‌తోపాటు అతిథులుగా వచ్చిన పుతిన్, కిమ్‌లు కూడా నియంత లక్షణాలు పుణికిపుచ్చుకున్నవారు. ఎన్నికలు లేకుండానో... బూటకపు ఎన్నికల ద్వారానో అధికారంలోకొచ్చినవారు. వీరికి జనమన్నా, వారి భద్రతన్నా ఏం పట్టింపు ఉంటుంది? సుంకాల యుద్ధంలో తలమునకలై అన్నిటినీ గాలికొదిలిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... జిన్‌పింగ్, పుతిన్‌లు ఉమ్మడిగా అమెరికాపై కుట్ర సాగిస్తున్నారని ఆరోపించారు. కనుక రాగల రోజుల్లో అమెరికా కండబల ప్రదర్శన అందరూ చూడాల్సి రావొచ్చు.

# పరోక్ష పన్నుల ప్రత్యక్ష బాదుడు




ఓ ఎలుక తొలుత కన్యగా మారి, వివిధ పరిణామాల తర్వాత మళ్లీ తన అసలు రూపాన్ని సంతరించుకొని సంతోషపడిన కథను మనందరం విన్నాం. ఆ కథేమిటంటే, ఓ ఎలుక కన్యగా మారుతుంది. ఆ కన్యను పెంచిన ఫాదర్ ఆమెకు వివాహం చేయాలనుకున్నాడు. అందుకు తగిన వరుడి కోసం వెతికాడు. తొలుత సూర్యుడు అత్యంత శక్తివంతమైన, యోగ్యుడైన వ్యక్తిగా భావించాడు. కానీ, సూర్యుడిని మేఘాలు కమ్మేయడం చూసిన ఆ ఫాదర్ తన మనసు మార్చుకున్నాడు. ఆ మేఘాలను గాలి ఎగరేసుకుపోయింది. దీంతో గాలికి మేఘాల కంటే ఎక్కువ శక్తి ఉందని ఆయన అనుకున్నాడు. కానీ, గాలిని పర్వతం అడ్డుకున్నది. అయితే, లోపలికి దూసుకెళ్లి మరీ కొండను తొలుస్తున్న ఎలుక శక్తి ముందు ఆ పర్వతం నిలవలేకపోయింది. ఇది చూసిన ఆ ఫాదర్ కన్యను మళ్లీ ఎలుకగా మార్చేశాడు. చివరికి ఓ ధైర్యవంతుడైన ఎలుకకు ఇచ్చి వివాహం చేశాడు. మన దేశంలో అమలవుతున్న వస్తు, సేవల పన్ను (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్- జీఎస్టీ) వ్యవహారం కూడా అచ్చం ఇలాంటిదే. ఆరు శ్లాబ్‌ల జీఎస్టీని రెండు శ్లాబ్‌లుగా ఆకర్షణీయంగా మారుస్తామని ప్రధాని ఇటీవల వాగ్దానం చేశారు. కానీ, తాజాగా జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకొచ్చిన సంస్కరణలు జీఎస్టీని కఠినమైన ఐదు శ్లాబ్‌లుగా మార్చేశాయి. 0 శాతం, 3 శాతం (బంగారంపై), 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. 28 శాతం శ్లాబ్‌ను 40 శాతం శ్లాబ్‌తో భర్తీ చేశారు. అయితే 12 శాతం శ్లాబ్‌ను తొలగించడంతో ఎలుక మళ్లీ తోకలేని ఎలుకగా మారిపోయింది. తాజా జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చేపట్టిన మదింపు అనేక వస్తువులు, సేవలపై రేట్ల తగ్గింపును పరిగణనలోకి తీసుకున్నదా? అనే అనుమానం కలుగకమానదు. ఇందులో తగ్గింపులతో పాటు కొన్నింటిపై జీఎస్టీ పెంపుదల కూడా ఉంది. ముఖ్యంగా, జీఎస్టీ పెరుగుదల మూలంగా ఇంధన ఖర్చులు భారీగా పెరిగే అవకాశం ఉంది. బొగ్గుపై ప్రస్తుతమున్న 5 శాతం స్థానంలో ఇకపై 18 శాతం పన్ను విధిస్తారు. ప్రస్తుతం బొగ్గుపై 5 శాతం జీఎస్టీతో పాటు టన్నుకు రూ.400 లెవీ కూడా ఉన్నమాట వాస్తవమే. కానీ, ఈ లెవీని ఈ సంవత్సరంలో ఏదో ఒక సమయంలో ఎత్తివేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. ఎందుకంటే రాష్ట్రాలు కోల్పోయిన ఆదాయాన్ని భర్తీ చేయడానికి తీసుకున్న అన్ని రుణాల చెల్లింపులు త్వరలో పూర్తవుతాయి. తద్వారా ఈ లెవీని ఎత్తివేసే అవకాశం ఉంది. కానీ, విద్యుత్తు ఉత్పత్తికి ఆధారమైన బొగ్గుపై తాజాగా పెంచిన 13 శాతం జీఎస్టీ మాత్రం అలాగే ఉండిపోతుంది. అంతేకాదు, ఇది విద్యుత్తుతో పాటు అన్ని రకాల వ్యయాలను పెంచుతుంది. విద్యుత్తును మొదటినుంచీ జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం లేదు. కాబట్టి, దానిపై ఎలక్ట్రిసిటీ డ్యూటీ వేస్తారు. దానిపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను క్లెయిమ్ చేయలేరు. అందువల్ల బొగ్గు ధరపై పడుతున్న ఈ అదనపు ఖర్చు విద్యుత్తు ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. తద్వారా ఇది దేశంలోని పరిశ్రమలు, ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులపై అదనపు భారం మోపుతుంది. తాజా జీఎస్టీ సంస్కరణలో తీసుకున్న నిర్ణయం మేరకు పెట్రోలియం ఉత్పత్తుల వ్యయం కూడా పెరగనున్నది. ఎందుకంటే ముడిచమురు, శుద్ధి చేసిన చమురు ఉత్పత్తులను పైప్‌లైన్ ద్వారా రవాణా చేసే సేవపై ప్రస్తుతమున్న జీఎస్టీని 12 శాతం నుంచి 18 శాతానికి పెంచారు. చమురు క్షేత్రాల అన్వేషణ, అభివృద్ధి, చమురు ఉత్పత్తికి సంబంధించిన జాబ్ వర్క్‌లపై కూడా జీఎస్టీ పెంచారు. ఈ కారణంగా పెట్రోలియం ధరలూ పెరుగుతాయి. తాజా సమావేశంలోనూ పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. కాబట్టి, ఈ అదనపు వ్యయాల భారం పూర్తిగా చమురు మార్కెటింగ్ కంపెనీలపైనే పడుతుంది. ప్రపంచ మార్కెట్‌లో ముడిచమురు ధరల్లో మార్పులతో సంబంధం లేని ధరల నిర్ణయ విధానాన్ని ఈ కంపెనీలు కలిగి ఉన్నాయి. కాబట్టి పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయి. జీఎస్టీ పెంపును నిందించకుండా, ఈ భారాన్ని వినియోగదారులు మోయాల్సి ఉంటుంది. వినియోగదారుల కళ్లకు స్పష్టంగా కనిపించే వస్తువులపై జీఎస్టీని తగ్గించి, వినియోగదారుడికి నేరుగా సంబంధం లేని వస్తువులపై జీఎస్టీని పెంచారు. తద్వారా పరోక్ష పన్నులు మరింత పరోక్షంగా మారాయి. వస్త్ర, ఎరువుల రంగాలపై ఉన్న సుంకాలను తొలగించడం స్వాగతించదగినదే. కానీ, ప్రభుత్వం వాటికి బదులుగా కొత్త ఆదాయ మార్గాలను సృష్టించుకున్నది. పాల ఉత్పత్తుల నుంచి పెన్సిల్ తయారీ వరకు అనేక రంగాలకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చింది. కానీ, వీటి ఇన్‌పుట్‌లపై జీఎస్టీ విధిస్తారు. వివిధ రకాల కలపపై సుంకం తగ్గించినప్పటికీ, ఇంకా 5 శాతం జీఎస్టీ కొనసాగుతున్నది. పెన్సిల్‌పై సుంకం సున్నా. కానీ, దీనివల్ల తయారీదారుడు ఇన్‌పుట్‌లపై చెల్లించిన పన్నులను పూర్తి ఉత్పత్తిపై చెల్లించిన పన్నుతో సరిచేయడానికి అవకాశం లేదు. లగ్జరీ, ప్రీమియం వస్తువులను సరిగ్గా నిర్వచించలేక, వాటి మధ్య వ్యత్యాసాన్ని స్పష్టం చేసే చక్కటి అవకాశాన్ని జీఎస్టీ కౌన్సిల్ కోల్పోయింది. ఇప్పుడు ఈ రెండు వర్గాలను ఒకే గాటన కట్టడంతో రెండింటిపై 40 శాతం పన్ను విధిస్తారు. ఉన్నతవర్గాల ప్రత్యేక ఆసక్తి, ఆకర్షణ కారణంగా ధర పెరిగినప్పుడు డిమాండ్ పెరిగే వస్తువులుగా లగ్జరీ వస్తువులను సరిగ్గా నిర్వచించాల్సింది. డెలివరీ సేవలపై జీఎస్టీని 5 శాతం నుంచి 18 శాతానికి పెంచడం, జీఎస్టీ పరిమితి కంటే తక్కువ లావాదేవీలు కలిగిన స్విగ్గీ వంటి డెలివరీ సంస్థలపై రివర్స్ చార్జి విధించడం ద్వారా జీఎస్టీ కౌన్సిల్ ఈ-కామర్స్ రంగంపై పన్ను భారాన్ని మరింతగా మోపింది. ప్రజలు విస్తృతంగా వినియోగించే వస్తువులపై పన్ను తగ్గింపు నిజంగా స్వాగతించదగినదే. కానీ, ఇది అన్ని రంగాలపై ఇంధన ఖర్చుల భారాన్ని మోపడం ద్వారా, ప్రీమియం వస్తువులను లగ్జరీ వస్తువులతో కలపడం ద్వారా, చాలా మందికి వాటిని అందుబాటులో లేకుండా చేయడం సాధ్యపడింది. చాలా మంది భారతీయులు తమ ఖర్చులను తగ్గించి, పోగు చేసిన పొదుపులో ఎక్కువ భాగాన్ని మరొక దానిపై వినియోగిస్తూ జీవిస్తుంటారు. కొన్ని వస్తువులపై కొంత డబ్బు ఆదా చేస్తే, అది మరొక వస్తువుపై ఖర్చు అవుతుంది. ఇలా ప్రీమియం వస్తువులతోపాటు అన్ని రకాల వస్తువుల వినియోగం పెరుగుతుంది. దేనిపై ఖర్చు చేసినా, చివరికి ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో ఆదాయం వెళ్తుంది. అందువల్ల, గణనీయమైన ఆదాయ నష్టం జరిగే అవకాశాలు చాలా తక్కువనే చెప్పాలి. ఈ నేపథ్యంలో జీఎస్టీ విధానంలో చేయాల్సిన అతిపెద్ద సంస్కరణ ఏమిటంటే, ఆర్బీఐ డిజిటల్ కరెన్సీ ఈ-రూపీ ద్వారా జీఎస్టీ చెల్లింపులను తప్పనిసరి చేయడం. ఇది అన్ని చెల్లింపులను పారదర్శకంగా మారుస్తుంది. తద్వారా అన్నింటిపై నిఘా వేసేందుకు ఆస్కారం ఉంటుంది. అన్ని రకాల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ మోసాలకు ఇది ముగింపు పలుకుతుంది. అంతేకాదు, వస్తువుల రవాణా సమయంలో ఈ-వే బిల్లుల అవసరం లేకుండా చేస్తుంది. జీఎస్టీని సంస్కరించడానికి ఇదే చివరి అవకాశం కాదు. తదుపరి సమావేశంలో అయినా జీఎస్టీ కౌన్సిల్ మెరుగ్గా పనిచేయాలి.

# తగ్గుతున్న బంజారాల ప్రాతినిధ్యం



తెలంగాణలో 31.78 లక్షల మంది (9.08 శాతం) గిరిజనులున్నారు. మొత్తం గిరిజనుల్లో బంజారాలు 20.44 లక్షల మంది (64.32 శాతం) ఉంటారు. 2008లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన తర్వాత తెలంగాణలో ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు లోక్‌సభ స్థానాలు ఒకటి నుంచి రెండుకు, శాసనసభ స్థానాలు ఏడు నుంచి 12కి పెరిగాయి. దీంతో గిరిజనులకు రాజకీయంగా అవకాశాలు పెరిగాయి. అయితే, రాష్ట్రంలో 32 గిరిజన ఉప కులాలు ఉన్నప్పటికీ, బంజారాలు, ఆదివాసీలు మాత్రమే రాజకీయంగా ప్రభావం చూపుతున్నారు. గిరిజనులు ఎక్కువగా ఆదిలాబాద్, కుమ్రంభీం- ఆసిఫాబాద్, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, మహబూబాబాద్, వరంగల్ రూరల్, మంచిర్యాల, నాగర్‌కర్నూల్ జిల్లాలో నివసిస్తున్నారు. గిరిజనుల అక్షరాస్యత శాతం 49.5 శాతం. అయితే, 1961లో కేవలం 7.64 శాతంగా ఉన్నటువంటి అక్షరాస్యత శాతం ప్రస్తుతం 49.5 శాతానికి పెరగడం శుభపరిణామం. అయితే, ఇంకా అక్షరాస్యత శాతం పెరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే గిరిజనులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఏర్పడుతుంది. రాష్ట్రంలో ఆదిలాబాద్, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాలు, అలాగే ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, వైరా, అశ్వారావుపేట, భద్రాచలం శాసనసభ నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ అయ్యాయి. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు శాసనసభకు మూడుసార్లు ఎన్నికలు జరుగగా ఇందులో 2014, 2018లలో బీఆర్ఎస్ అధికారం చేపట్టగా, 2023లో అనూహ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గత మూడు లోకసభ ఎన్నికల్లో మహబూబాబాద్ లోకసభ స్థానంలో బంజారాలు గెలుపొందితే, అదిలాబాద్ లోకసభ స్థానంలో ఆదివాసీ నేతలు గెలుపొందుతూ వస్తున్నారు. మహబూబాబాద్ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు శాసనసభ నియోజకవర్గాలకు గాను నర్సంపేట మినహా డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం శాసనసభ నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్‌డ్. ఈ ఆరు స్థానాలలో 2014, 2018లలో మూడు స్థానాలు ఆదివాసీలు, మూడు స్థానాలను బంజారాలు గెలుపొందారు. 2023లో నాలుగు శాసనసభ స్థానాల్లో ఆదివాసీలు, రెండు స్థానాల్లో బంజారాలు గెలిచారు. అయినా 2024 లోకసభ ఎన్నికల్లో మాత్రం బంజారా నేత ఎంపీగా విజయం సాధించారు. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ 2014, 2019, 2024లలో మహబూబాబాద్ లోకసభ స్థానం నుంచి బంజారాలనే బరిలో నిలిపాయి. ఆదిలాబాద్ లోకసభ నియోజకవర్గ పరిధిలోని మొత్తం ఏడు శాసనసభ స్థానాల్లో సిర్పూర్, ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్ జనరల్ నియోజకవర్గాలు కాగాబీ ఆసిఫాబాద్, ఖానాపూర్, బోథ్ నియోజకవర్గాలు మాత్రమే షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేశారు. ఈ మూడు నియోజకవర్గాల్లో 2014, 2018లలో ఒక స్థానాన్ని కోయ, రెండు స్థానాలను బంజారా నేతలు కైవసం చేసుకున్నారు. అయితే, 2023లో రెండు శాసనసభ స్థానాల్లో ఆదివాసీలు గెలవగా, ఒక స్థానంలో బంజారా నేత గెలిచారు. ఇక్కడ ప్రధాన పార్టీలు 2014, 2019, 2024 లోకసభ ఎన్నికల్లో బంజారాలకు టికెట్ కేటాయించినప్పటికీ, ఆదివాసీ నేతలే విజయం సాధించారు. తెలంగాణలో గత మూడు పర్యాయాలు జరిగిన శాసనసభ ఎన్నికలలో షెడ్యూల్డ్ తెగలకు కేటాయించిన శాసనసభ నియోజకవర్గాలలో గెలిచిన అభ్యర్థులను ఉపకులాల వారీగా పరిశీలిస్తే, బంజారాలు, ఆదివాసీలు ఏయే నియోజకవర్గాల్లో ప్రభావం చూపుతున్నారో మనకు అర్థమవుతుంది. స్వరాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ములుగు, వైరా నియోజకవర్గాల్లో బంజారా అభ్యర్థులు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బంజారా కులానికి చెందినవారు ఎక్కువ సీట్లు గెలుపొందగా, ఇదే సామాజికవర్గానికి చెందిన అజ్మీరా చందూలాల్ మంత్రివర్గంలో స్థానం పొందారు. అలాగే 2018లో జరిగిన రెండవ అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు నియోజకవర్గాల్లో అనగా ఆసిఫాబాద్, ములుగు, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలంలో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, ఏడు నియోజకవర్గాల్లో అనగా ఖానాపూర్, బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, ఇల్లందు, వైరాల్లో బంజారా అభ్యర్థులు గెలుపొందారు. బంజారా సామాజికవర్గానికి చెందిన సత్యవతి రాథోడ్‌కు మంత్రివర్గంలో చోటు దక్కింది. ఆదివాసీ నేత రేగా కాంతారావుకు ప్రభుత్వ విప్‌గా అవకాశం దక్కింది. ఇక 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో అనగా ఆసిఫాబాద్, ఖానాపూర్, ములుగు, పినపాక, ఇల్లందు, అశ్వారావుపేట, భద్రాచలంలో ఆదివాసీలు గెలువగా, ఐదు నియోజకవర్గాల్లో అనగా బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, వైరాలో బంజారా అభ్యర్థులు గెలిచారు. ఈ ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో ఆదివాసీ అభ్యర్థులు గెలువగా, అదే సామాజికవర్గానికి చెందిన ధనసరి అనసూయకు మంత్రివర్గంలో స్థానం దక్కింది. బంజారా నేత జాటోత్ రాంచందర్ నాయక్‌కు డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం కల్పించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి రెండు శాసనసభ ఎన్నికల్లో బంజారాలు ఎక్కువ స్థానాల్లో గెలుచుకోగా, మూడవ శాసనసభ ఎన్నికల్లో ఆదివాసీలు ఎక్కువ స్థానాలను గెలుచుకున్నారు. మొదటినుంచీ ఆసిఫాబాద్, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం స్థానాల్లో ఆదివాసీలు గెలుపొందుతుండ గాబీ బోథ్, దేవరకొండ, డోర్నకల్, మహబూబాబాద్, వైరా శాసనసభ స్థానా ల్లో మాత్రం బంజారాలు గెలుస్తూ వస్తున్నారు. ఖానాపూర్, ములుగు, ఇల్లం దు నియోజకవర్గాల్లో మాత్రం బంజారాలు గాని, ఆదివాసీలు గాని వరుసగా మూడు పర్యాయాలు ప్రభావితం చూపలేకపోయారు. బీఆర్ఎస్ సర్కారు రెండుసార్లు మంత్రిమండలిలో బంజారాలకు అవకాశం కల్పించగా, మూడవసారి కాంగ్రెస్ పార్టీ ఆదివాసీలకు స్థానం కల్పించింది. తెలంగాణలో ఆదివాసీలకు మంత్రిమండలిలో చోటు దక్కడం ఇదే మొదటిసారి. తెలంగాణలో అత్యధికంగా ఉన్న బంజారా గిరిజనులకు కాంగ్రెస్ మంత్రివర్గంలో సరైన ప్రాతినిధ్యం లభించలేదని చెప్పవచ్చు. బంజారా నేతను ఉప సభాపతిగా నియమించినప్పటికీ, వారిలో నిరాశ అలుముకున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని గిరిజన సంఘాలు, నాయకులు తమ గొంతు వినిపించి, మంత్రివర్గంలో తమకు తగిన స్థానం కల్పించాలని కోరాల్సిన అవసరం ఉన్నది.

# తిప్పనగుల్ల హైదర్ చెరువు కెనాల్ కాలువను వెంటనే మరమ్మతులు చేపట్టాలి

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి..

## రామాయంపేట నుండి నిజాంపేట్,నస్కల్ వెళ్లే దారిలో తాత్కాలిక రోడ్ పనులు వెంటనే చేపట్టాలి..

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.







**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో గల హైదర్ చెరువు కాలేశ్వరం ప్రాజెక్ట్ కెనాల్ కాలువను ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి పరిశీలించారు.హైదర్ చెరువుకు కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ ద్వారా సాగునీరు వచ్చేవి.గత మూడు సంవత్సరాల క్రితం పుష్కలంగా పంటలు పండేవి,గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కెనాల్ కాలువ తెగిపోవడంతో రైతుల పంట పొలాలు నీట మునిగి పంట నష్టం వాటిలింది అన్నారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ..కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ ద్వారా హైదర్ చెరువుకు నీళ్లు వచ్చేవని భారీ వర్షాలకు హైదర్ చెరువు నుండి కెనాల్ కు నీళ్లు రివర్స్ పోవడం ద్వారా కాలువ తెగిపోవడం జరిగింది అన్నారు. రైతుల పంట పొలాలు ముని పోడమే కాకుండా చెరువులో నీళు లేకుండా పోతున్నాయని ఆరోపించారు.ఇరిగేషన్ అధికారులకు అడిగితే మాకు సంబంధం లేదని కాలేశ్వరం ప్రాజెక్టు వాళ్లకు సంబంధం అనడంతో కాలేశ్వరం ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడి త్వరగా తెగిపోయిన కాలువ పనులను పునరుద్ధరించాలని సూచించారు.ఇట్టి విషయాన్ని ప్రజావాణి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.భారీ వర్షాలకు బ్రిడ్జిలు కల్వర్టులు దెబ్బ తినడంతో రామయంపేట నుండి సిద్దిపేటకు వెళ్లేదారిలో నందిగామ బ్రిడ్జి కృంగిపోవడంతో ప్రత్యామ్నాయంగా కల్వకుంట నుండి పులిమామిడి ప్రగతి ధర్మారం నుండి వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. నిజాంపేట నుండి నస్కల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జి కూలిపోయి వారం రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని,ఈ రెండు మూడు రోజులలో దెబ్బతిన్న బ్రిడ్జి కల్వర్టుల పనులు ప్రారంభించక పోతే బీఆర్ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు,పంట పొలాలలో ఇసుక మెటలు పెట్టడం ద్వారా నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోపరి నర్సింలు,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,మాజి సొసైటీ చైర్మన్ పప్పుల. కిష్టారెడ్డి,నాయకులు వెంకటస్వామిగౌడ్,రంజిత్ గౌడ్,నాయిని లక్ష్మణ్ నరేందర్ నాయక్, మొగులస్వామి రమేష్ వెంకటరెడ్డి,తదితరులు ఉన్నారు...

### రామంతపూర్ డివిజన్లో విఘ్నేశ్వరుడి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వీఎస్ఎస్ ప్రభాకర్





**ఉప్పల్,సెప్టెంబర్ 07 (సూర్యరేఖ)** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామంతపూర్,రాజేంద్రనగర్ లో నిమర్జనం వేడుకలో నిర్వహించిన ఆర్కె స్టార్ ప్రోగ్రాంకి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తాను ఘనంగా సన్మానించి,స్వాగత వేదిక వద్ద పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...గణనాథుడిని భారతదేశంలో మాత్రమే కాదు విదేశాల్లో కూడా వివిధ రూపాల్లో వివిధ పేర్లతో పూజిస్తారని, అందులో ముఖ్యంగా నేపాల్, శ్రీలంక, మాయన్మార్,థాయిలాండ్, ఇండోనేషియా,జపాన్,మలేషియా వంటి అనేక దేశాల్లో గణనాథుని వివిధ పద్ధతుల్లో పూజిస్తూ, ఆయా దేశాల్లో వినాయకుని విఘ్నాలు తొలగించే దైవంగా భావిస్తారని ఆ విఘ్నాలను తొలగించే గణనాథుని ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహ సభ్యులు రుద్రాల నరసింహ,ప్రశాంత్ (టోనీ) విజయ్ (డాలీ),రాకేష్,కమిటీ సభ్యులు బిజెపి నాయకులు కాపర్తి మోహన్ కృష్ణ,బొడ్డుపల్లి దానయ్య కల్మకల లింగం,దయాకర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరమణపురంకాలనీ మహాగణపయ్య లడ్డూ వేలంలో రూ.36 వేలకు దక్కించుకున్న కాలనీ జనరల్ సెక్రెటరీ జి.బి.సాయి కుటుంబం





**ఉప్పల్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** రామంతపూర్ శ్రీరమణపురంకాలనీ శ్రీలలిత పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం 30వ సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగాయి. మహా గణపయ్య లడ్డు వేలం పాటలో శ్రీరమణపురంకాలనీ జనరల్ సెక్రెటరీ జి.బి. సాయి వేలంపాటలో పాల్గొని రూ.36 వేలకు వారి కుటుంబం దకించుకున్నారు.వేలం పాటలో కాలనీ వాసులు పాల్గొగా చివరికి జి.బి.సాయి కుటుంబం సొంతం చేసుకుంది. ఆలయ చైర్మన్ చారి,కాలనీ అధ్యక్షులు రాములు,ముఖ్య సలహాదారులు గడ్డం రవికుమార్,కమిటీ సభ్యులు రామకృష్ణ, సుధాకర్, రామేశ్వరప్ప కాలనీవాసులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి






**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మండల పరిదిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి రవీందర్ తల్లి సుమ నమ్మ అనారోగ్యంతో ఆదివారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెడ్డిశెట్టి రవీందర్,ను పరామర్శిం చి మనో ధైర్యాన్ని తెలిపారు.సుమనమ్మ మరణించడం చాలా బాధాకరమని అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.అలాగే నార్ల పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తల్లి బెజనమైన అనసూయ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరిపటి సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోపరి నర్సింలు,మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ సొసైటీ మాజీ చైర్మన్ కిష్టరెడ్డి, దయాకర్,స్వామి,వెంకటస్వామి గౌడ్,రంజిత్ గౌడ్ నాయిని లక్ష్మణ్ నరేందర్ నాయక్ మొగుల స్వామి,వెంకట్ రెడ్డి,రమేష్, తదితరులు ఉన్నారు.

### గణనాథుడికి 9రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలుచేసి,ఘనంగా వీడ్కోలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని లంగర్ హౌస్ డిఫెన్స్ కాలనీలోని రక్తామైసమ్మ ఆలయం ప్రాంతంలోని యువ భక్తపూర్ సమాజ్ శివ పుత్ర సమంత మండపంలో లంగర్ హౌస్ బస్తీ ముఖ్యసలహాదారులు ఆరెల్ల జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి,అన్న ప్రసాద వితరణ గావించారు భారీ ఊరేగింపుతో ఘనంగా వీడ్కోలు పలికారు.అత్యంత భక్తి శ్రద్ధలతో గణనాథుడి శోభాయాత్ర ప్రశాంతంగా సాగింది.ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ...30 ఏళ్ల నుండి వేడుకలు నిర్వహిస్తున్నామని గణనాథుడి కృపాకటాక్షలకు పాత్రులైన ప్రజలు,కాలనీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం కోశాధికారి ఆరెల్ల వెంకటేశ్ యాదవ్,ఆరెల్ల కార్తీక్ యాదవ్,చందు యాదవ్,దిలీప్ యాదవ్,గడ్డం నవీన్,బిక్షపతి యాదవ్, సంతోష్ యాదవ్,అరుణ్,తదితర బస్తీ వాసులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆరెల్ల శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డిఫెన్స్ కాలనీలోని రక్తామైసమ్మ ఆలయం ప్రాంతంలో అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు ఆరెల్ల శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వీచ్చేసిన ప్రముఖులు, బస్తీ వాసులు ఆరెల్ల శ్రీశైలం యాదవ్ కు శుభకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం కోశాధికారి ఆరెల్ల వెంకటేశ్ యాదవ్,ఆరెల్ల కార్తీక్ యాదవ్ చందు యాదవ్,దిలీప్ యాదవ్,గడ్డం నవీన్,బిక్షపతి యాదవ్ సంతోష్ యాదవ్,అరుణ్,శ్రీనివాస్ ముధిరాజ్, వెంకటేష్ యాదవ్ ప్రవీణ్, శేఖర్,చింటు ముధిరాజ్, డి.సతీష్,మధు గౌడ్,కోమల్ పటేల్,వి5న్యూస్ సాయిరాజ్,తదితర బస్తీ వాసులు పాల్గొన్నారు.

### జాతీయ అణగారిన తరగతుల న్యాయ హక్కుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శిగా సతీష్ బాడ్ల.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** జాతీయ అణగారిన తరగతుల న్యాయ హక్కుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం నుండి సతీష్ బాడ్ల నియమితులైనారు.ఈ సందర్భంగా జియాగూడ పోలీస్ కాలనీ,వాల్మీకినగర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సతీష్ బాడ్ల మాట్లాడుతూ...జాతీయ అణగారిన తరగతుల న్యాయ హక్కుల మండలి తనపై గల నమ్మకంతో అప్పగించిన భాద్యతలు త్రికరణ శుద్ధిగా నిర్వహిస్తానని తెలిపారు.అణగారిన తరగతుల న్యాయం సమానత్వం,విజయం,ఐక్యత కోసం పాటుపడతానని అన్నారు.తాను ఇప్పటికే సమాజసేవలో కొనసాగుతున్నానని,భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధిగా సామజిక సేవ చేస్తున్నానని సతీష్ బాడ్ల పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి





**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మండల పరిదిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి రవీందర్ తల్లి సుమనమ్మ (85)అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే నార్ల పూర్ గ్రామానికి చెందిన,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తల్లి బెజనమైన అనసూయ (65)అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు మాజీ సర్పంచ్ సంగు స్వామి స్వామి,గోపరి నర్సింలు,చల్మేటి నాగరాజు సూరా రాములు పంపరి నగేష్ తిరుమల్ గౌడ్,తాడెం మల్లేశం పాల్గొన్నారు.

# ఎండి జహంగీర్ ఆధ్వర్యంలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు





## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్,సెప్టెంబర్ 07 (సూర్యరేఖ)** మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రామంతపూర్ గాంధీనగర్ మసీదు వద్ద ఎండి జాంగిర్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తవిడ బోయిన గిరిబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు మసిముక్కల సైదయ్య యాదవ్,సంబట్ నరేష్,లు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ...**

మిలాద్ నబీ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అల్లా ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుతున్నానని అన్నారు.ప్రవక్త సూచించిన విధంగా ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి రజాక్,ఎండి శంభో ఇతర మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వరకు గణనాథులకు ఘనంగా వీడ్కోలు పలికిన భాగ్యనగర్ ఉత్సవ సమితి చిల్కానగర్ శాఖ ప్రతినిధులు





## ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకనగర్ శాఖ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో గణేష్ నిమజ్జన స్వాగత వేదిక ఏర్పాటుచేసి శనివారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు గణనాధులకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికి నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనానికి తరలి వెళుతున్న గణనాధులకు వీడ్కోలు చెబుతూ సాంస్కృతిక కార్యక్రమాలను, జానపద నృత్యాలను తిలకించి విజయవంతం చేశారు.కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహక భక్తులకు, ప్రజాప్రతినిధులకు, పురప్రముఖులకు వివిధ పార్టీనాయకులకు,ప్రతి ఒక్కరికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకనగర్ శాఖ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్,ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దేవసాని బాలచందర్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుక నగర్ శాఖ కన్వీనర్ సంఘీ స్వామి యాదవ్,కో-కన్వీనర్లు తెలంగాణ సంపత్, దాసరి యాదగిరి,ముత్యాల కృష్ణారెడ్డి,మొక్కుపల్లి రాజేష్ తదితరులు పాల్గొని గణేష్ మండప నిర్వాహకులకు సహాయ సహకారాలు అందించారు.

## గణనాధుని లడ్డూను దక్కించుకున్న ఎస్ఆర్కేటీం

**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిమజ్జనం ప్రక్రియ జరగడంతో మాణిక్యమ్మకాలనీలోని ఇంద్రారెడ్డి యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవాల కమిటీలోని గణేష్ విగ్రహం వద్ద ఉన్న లడ్డూ వేలంలో ఎస్ఆర్కే టీం రూ.45 వేలకు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.



## భహిరంగ సభ స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్..



**కామారెడ్డి సెప్టెంబర్07(సూర్యరేఖ)** ఈనేల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ భహిరంగ సభను పరిశీలించిన మంత్రులు సీతక్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ,వాకిటి శ్రీహరి,లతో ఎంపీ సురేష్ షెట్కార్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతరావుతో కలిసి స్థల పరిశీలించారు.ఈ సందర్భంగా మదన్మోహన్ మాట్లాడుతూ... ఈనేల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ భహిరంగ సభ ను విజయవంతం చేయాలని,కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

## ద్విజ్వర్ సింగ్ బృందం ఆటవిడుపు ఊటీ యాత్ర..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్విజ్వర్ సింగ్ బృందం ఆటవిడుపుగా ఊటీ యాత్రకు బయలు దేరారు.వినాయక చవితి వేడుకలు సందర్భంగా 9 రోజుల పాటు గోల్కొండ జిల్లాలోని పలు ప్రాంతాలల్లో పలు మండపాలలో అర్ధ రాత్రి వరకు పాల్గొని గణనాథుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అలసి పోయారు.గణపయ్యలు వచ్చే సంవంత్సరం మల్లి వస్తామని,నిమర్జనని వెళ్లగా ద్విజ్వర్ సింగ్ బృందంతో ఆటవిడుపుగా ఊటీ యాత్రకు సేద తీరడానికి వెళ్లారు.

## ప్రజల కోసమే పోలీసులు..

**డీజే వల్ల కలిగే అనర్థాలను తెలిపిన పోలీసులు**





**బెల్లంపల్లి,సెప్టెంబర్07 (సూర్యరేఖ)**డీజే సౌండ్ సిస్టమ్ వాడకంతో సమాజానికి,వ్యక్తిగత ఆరోగ్యానికి అనేక అనార్ధాలు కలుగుతున్నాయని బెల్లంపల్లి జిల్లా పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ మద్దతుగా పనిచేస్తున్నారు. డీజే వాడకాన్ని నియంత్రించడం ద్వారా ప్రాణ నష్టం ఆరోగ్య సమస్యలు సామాజిక అనర్ధాలు తగ్గతాయని అధికారులు స్పష్టం చేశారు.డీజే వాడకం వల్ల అధిక శబ్ద కాలుష్యం పెరిగి ప్రజల జీవిత నాణ్యత హ్రాసం అవుతోంది.ముఖ్యంగా పెండ్లిళ్లు,ఉత్సవాలు, వ్యక్తిగత వేడుకల్లో అక్రమంగా డీజే వాడడం వల్ల సమీప ప్రజల ఆరామాన్ని కలుషితం చేస్తోంది.ఈ అధిక శబ్దం వల్ల మానసిక ఒత్తిడులు ముసురు కలగడం,ఒత్తిడితో గందరగోళాలు,సామాజిక సంఘర్షణలు ప్రజల మధ్య అవిశ్వాస పరిస్థితులు నెలకొంటున్నాయి.ఈ నేపథ్యంలో ఏసిపి రవికుమార్, వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు,రూరల్ సీఐ అనుక్, టూటౌన్ ఎస్ఐ,త్రీటౌన్ ఎస్ఐ ప్రజల శ్రేయస్సుకే కట్టుబడి పనిచేస్తున్నారు. మీకోసం మేము పని చేస్తున్నాం,అనే దృష్టితో ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజే వాడకానికి అనుమతి ఇవ్వడం లేదు.పోలీసుల సూచన ప్రకారం వేడుకలు జరుపుకునేటప్పుడు నార్మల్ బ్యాండ్లు,సంగీత వాయిద్యాల ద్వారా ఆనందాన్ని సాంప్రదాయంగా సమాజానికి హానికరం లేకుండా జరపాలని ప్రత్యేకంగా సూచిస్తున్నారు.ప్రజల ఆరోగ్య రక్షణ, సమాజ శాంతి సుసంపన్నమైన సంస్కృతి కోసం ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలకు ఆజ్ఞాపించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలియజేశారు.

సూర్య

సోమవారం 8 సెప్టెంబర్ 2025

## ఉజ్వల సంప్రదాయానికి,భక్తుల ఉత్సాహానికి ప్రతీక వినాయక నవరాత్రి వేడుకలు..

మిత్ర కృష్ణ



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథ స్వామి దేవాలయం ప్రాంగణంలో పండితులు శేషాచారి,బద్రీనాథ్ చారి,ల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన మండపంలోని గణనాథుని మిత్ర అసోసియేట్స్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,నిమర్జన ఊరేగింపును ప్రారంభించారు.అనంతరం నిర్వాహకులు మిత్రకృష్ణను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ... వరాలను సిద్ధింపచేసే వరసిద్ధివినాయక నవరాత్రి వేడుకలు భక్తుల ఉత్సాహానికి,ఉజ్వల సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు.ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలు ఐక్యతకు ప్రతీకలని అన్నారు.నేటి యువత గణేశ మండపాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని,నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శంకర్ రాజ్,సందీప్ లాల్ యాదవ్,ఉమేష్ మహేష్కర్ స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన జాల భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు చల్మేటి భాగ్యలక్ష్మి నరేందర్ దంపతులు వారి కుటుంబానికి రూ.5వేలతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందిస్తున్న చల్మేటి భాగ్యలక్ష్మి నరేందర్,కు గ్రామస్తులు తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాల పోచయ్య, గరుగుల సుధాకర్, గెరిగంటి బాబు,అమర్,తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ టాటానగర్ ప్లాస్టిక్ స్క్రాప్‌గోదాంలో అగ్ని ప్రమాదం..భారీగా ఆస్తి నష్టం.!




**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** కాటేదాన్ పరిశ్రామిక వాడలోని టాటానగర్ ప్లాస్టిక్ స్క్రాప్ గోదాంలో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది.ప్రమాదవశాత్తు ప్లాస్టిక్ స్క్రాప్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.మంటలు చాలా వేగంగా వ్యాపించడంతో గోడలు,ప్లాస్టిక్ వ్యర్థాలు అన్ని కాలిపోయాయి.మంటల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాలన్నీ పొగతో నిండిపోయాయి.పొగ కారణంగా అక్కడి ప్రజలు ఊపిరాడక ఇబ్బంది పడ్డారు.ఆ సమయంలో గోదాంలో ఎవ్వరూ లేకపోవడం ఊరట కలిగించే విషయం.పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్,చంద్రాయన గుట్ట ఫైర్ సిబ్బంది...రెండు ఫైర్ ఇంజన్,ల సాయంతో మంటలను అదుపు చేశారు.

**ఎలాంటి అనుమతులు లేకుండా స్క్రాప్ గోదాం..**

ఎటువంటి అగ్నిమాపక శాఖ అనుమతులు లేకుండా ఈ గోదాంను పెట్టినట్లు అధికారులు తెలిపారు. గోదాం నిండా స్క్రాప్?ను నింపటం వల్ల మంటలను ఆర్పేందుకు ఎక్కువ సమయం పట్టిందని రాజేంద్రనగర్ ఫైర్ ఎస్సై చంద్రనాయక్ తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు అంటుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.ఆస్తి నష్టం మాత్రం భారీగా జరిగిందని అంచనాకు వచ్చారు.ప్రమాదానికి గల కారణాలపై అగ్నిమాపక అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# వినాయక నిమజ్జనంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 07 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్,చిలుకనగర్, రామంతాపూర్ డివిజన్లలో టైగర్ గైస్ ఇందిరనగర్ రామాంతపూర్,వేగస్ టీమ్ యూత్ అసోసియేషన్ భవానినగర్ ఆధ్వర్యంలో మండప నిర్వాహకులు అద్వర్యంలో వినాయక నిమర్జనం ఊరేగింపులో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాలు వినాయక మండప నిర్వాహకులు అసోసియేషన్లో ప్రతినిధులు శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు జరపకుండా విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# నిరుపేదలకు సహాయం అందించిన ఇక్షణ ఫౌండేషన్ సమీక్ష ఫౌండేషన్





**రామాయంపేట,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు సహాయంగా హైదరాబాద్‌కు చెందిన ఇక్షణ ఫౌండేషన్,సానీక్ష ఫౌండేషన్ సౌజన్యంతో హెల్పింగ్ హ్యాండ్ హైదరాబాద్ వారి సహకారంతో రామాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో టార్పాలిన్ షీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండలం రామాయపల్లి, రామాయంపేట మండలం సదాశివనగర్ తండా, తునిగండ్ల గ్రామానికి చెందిన నారాయణ తండా ప్రాంతాల్లో నివసించే బాధితులకు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఇక్షణ ఫౌండేషన్ సహవ్యవస్థాపకులు రాజ్ శేఖర్ రెడ్డి,సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ,మహేష్,తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సూపరింటెండెంట్ కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి,రవి తేజ,ఇక్షణ ఫౌండేషన్ సభ్యులు రాజు శ్రీకాంత్ కిరణ్ శ్రీను పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు శ్రీకాంత్,వినోద్ జీవన్,తదితరులు కార్యక్రమంలో భాగమయ్యారు.గ్రామస్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని కోరుకున్నారు.

# బెల్లంపల్లి మండల ఆటో డ్రైవర్ల అధ్యక్ష ఎన్నికలో కాసు శ్రీనివాస్ విజయం



**బెల్లంపల్లి,సెప్టెంబర్07(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండల కేంద్రంలో సోమవారం కార్నల్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సంఘ అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించబడింది.మొత్తం 202 ఆటో డ్రైవర్‌లకు ఓటు హక్కు ఉండగా,160 ఆటో డ్రైవర్‌లు ఓటు వేయడం ద్వారా ఎన్నికలో పాల్గొన్నారు.ఎన్నిక ఫలితాల ప్రకారం కాసు శ్రీనివాస్ 83 ఓట్లను సేకరించి విజయం సాధించగా,దూడ రాజు 77 ఓట్లు పొందారు.కాసు శ్రీనివాస్ విజయం సాధించిన ముఖ్య కారణంగా ఆయన ఆటో డ్రైవర్ల సంక్షేమానికి పునర్వ్యాఖ్యాపించిన ప్రణాళికలు, సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తావించబడ్డాయి. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక కమిటీ చైర్మన్ గాజుల ముఖేష్,తెలంగాణ రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు రవికుమార్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షుడు కట్టా రాంకుమార్ ఆధ్వర్యంలో కాసు శ్రీనివాస్ శాలువాతో సన్మానించబడ్డారు మరియు స్వీట్లు తినిపించబడ్డాయి. అంతేకాక కాజీపేట మండల ఆటో యూనియన్‌లో జేఏసీ కమిటీని త్వరలో కాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూర్తి చేయడం నిర్ణయించబడింది.ఈ ఎన్నిక ద్వారా ఆటో డ్రైవర్ల సంఘ అభివృద్ధికి దోహదం కలగనుందని మండల,జిల్లా ఆటో సంఘాలు పేర్కొన్నారు.

## లంగర్ హౌస్ లో ఘోర రోడ్డు ప్రమాదం...


**యువతి మృతి,మరో ఇద్దరికి తీవ్రగాయాలు**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)**లంగర్ హౌజ్ లోని జాముౖన దర్గాసమీపంలో ఆదివారం తెల్లవారు వినాయక నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ క్లియర్ విధులు నిర్వహిస్తున్న డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వాహనాన్ని ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదఘటనలో కారులో ఉన్న యువతి అక్కడికక్కడే మృతిచెందగా,తీవ్ర గాయాలతో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది.పోలీసు వాహనంలో ఉన్న ముగ్గురు పోలీసులకు స్వల్పంగా గాయాలయ్యాయి.ఈ ప్రమాద సమయంలో కారులో ఇద్దరు యువకులు,ముగ్గురు యువతులున్నారు. కారులో మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న పోలీసులకు,మద్యం మత్తులో ప్రయాణం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.మృతిచెందిన యువతి కశ్వి(20)గా గుర్తించగా,లంగర్ హౌస్ పోలీసులు కేసు నమోదుచేసిన దర్యాప్తు ప్రారంభించారు.

# ఘనంగా రామాయంపేటలో వినాయక నిమజ్జనం





**టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు..**

**రామాయంపేట,సెప్టెంబర్07(సూర్యరేఖ)** రామాయంపేటలో వినాయక నిమజ్జనం కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేశాయని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రబాత్ రావు తెలిపారు.సఫారీ కార్మికులు,మున్సిపల్ అధికారులు రెవెన్యూ సిబ్బంది ఎలక్ట్రిక్ విభాగం హెల్త్ డిపార్ట్మెంట్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు,ఆర్డీవో,కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరు సమన్వయంతో సహకరించడం వల్లే రామాయంపేట సర్వైకుంట వద్ద నిమజ్జనం ఘనంగా నిర్వహించగలిగామని ఆయన అన్నారు.ముఖ్యంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో సర్వైకుంట వద్ద జేసీబీలతో లెవెలింగ్ పనులు పూర్తి చేసి,వినాయక నిమజ్జనానికి అన్ని సదుపాయాలు కల్పించామని వివరించారు. మూడు రోజులపాటు సర్వైకుంట వద్ద టెంటులు వేసి ఆశా వర్కర్లు,హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కార్మికులు అక్కడే తిష్ట వేసి సమర్థవంతంగా ఏర్పాట్లు నిర్వహించారని చెప్పారు."గత పది సంవత్సరాలుగా ఎవరూ చేయని పనులు మేము చేసి చూపిస్తున్నాం. ప్రజల సంక్షేమమే మా లక్ష్యం..ప్రజలు బాగుంటేనే మేము బాగుంటాం" అని సుప్రభాత్రావు స్పష్టం చేశారు.అలాగే రాబోయే దుర్గామాత నవరాత్రుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని బతుకమ్మ సంబరాలకు చెరువుల వద్ద తగిన ఏర్పాట్లు చేసి మహిళలు సుఖసంతోషాలతో పాల్గొనేలా కాంగ్రెస్ పార్టీ తరపున కృషి చేస్తామని తెలిపారు.



ఈ సందర్భంగా స్థానిక ప్రజలు విస్తృతంగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సదుపాయాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,మాజీ కౌన్సిలర్లు సుందర్ సింగ్. దేమే యాదగిరి,చిలుక గంగాధర్,బుర్ర అనిల్ కుమార్,పోచమ్మల అశ్విని శ్రీనివాస్,చింతల స్వామి, బిజెపి నాయకులు శంకర్ గౌడ్,చింతల శేఖర్, అవినాష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం

**బీఆర్ఎస్ నాయకులు**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్ శ్రీరాంనగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాదాచారులు,వాహనదారులు ఇంటి నుంచి బయటకు వెళ్లి రావడానికి జంకుతున్నారని,తిరిగి ఇంటికి వచ్చేలోపు రహదారి పరిస్థితిని బట్టి శరీరంలోని ఎముకల స్థితిగతులు ఎలా ఉంటాయో అని బెంబేలెత్తుతున్నారన్నారు. నానా అవస్థలు పడుతున్నట్లు స్థానికులు వాపోయారు.కాలనీ చివరలో కూడా నీటి సరఫరా వ్యవస్థ బాగుండాలనే సదుద్దేశంతో కొంత మేర స్థలాన్ని కేటాయించి అక్కడ నీటి ట్యాంక్ కట్టడం వరకు సబబుగా ఉందని,అధికారుల అశ్రద్ధ వలన నీటి ట్యాంక్లో నీటిని నింపి సరఫరా చేయకుండా ఖాళీగా పెట్టడంతో పరిసర ప్రాంతాలలో




స్థానికులు చెత్త చెదారం వేయడం పరిపాటిగా మారిందని,ఆ ఖాళీ స్థలంలో చెత్తా చెదరంతో పాటు కార్లు పార్కింగ్ చేయడంతో మొదలుపెట్టి ప్రస్తుతం తడకలతో కుటీరం కట్టడం,మున్ముందు అది కాస్త కబ్జాకు గురయ్యే ప్రమాదం ఎంతైనా ఉందని అన్నారు.పరిష్కారంగా తడకలతో కట్టిన కుటీరంను తొలగించి చెత్త కుప్పలను




తీసివేయాలని స్థానిక ప్రజలు తెలిపారు. మణికొండలో దాదాపు అన్ని పుర వీధులు చెత్తకుప్పలతో ఉండడం సర్వసాధారణ విషయమని,సంబంధిత అధికారులెమో తమకు ఏమి పట్టనట్టుగా ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని చెత్త కుప్పలను వెంటనే తరలించి పిల్లల వయోజనుల ఆరోగ్యాలు దెబ్బతినకుండా చూడవలసిన కనీస బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని స్థానికు ప్రజలు విన్నవించారు.

# నవ భారత సంఘం వద్ద నున్న విఘ్నేశ్వరుడి లడ్డుల వేలం

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** జియగూడ డివిజన్ లోని ఇమంపురా నవభారత సంఘం ఎమ్.సి.ఎచ్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన మండపంలోని విఘ్నేశ్వరుడి వద్ద 11 రోజుల పాటు పూజలు అందుకున్న పవిత్రమైన 2 లడ్డులను సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు.హోరహోరీగా జెరిగిన వేలంపాటలో సంఘం సభ్యులతో పాటు మంది భక్తులు పాల్గొన్నారు.పెద్ద లడ్డును రూ.1.15వేలకి కుమ్మరికుంట్ల శ్రీకాంత్ కైవసం చేసుకున్నారు.చిన్నలడ్డును ఎన్నాళ చేతన్ రూ.31.6వేలకు కైవసం చేసుకున్నారు.నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ కుమ్మరి కుంట్ల శ్రీకాంత్,ఎన్నాల చేతన్ లను శాలువాలు కప్పి పూలమాలతో ఘ నంగా సన్మానించి లాదు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు జి.వినయ్ కుమార్,ప్ర.కార్యదర్శి వై.జస్వంత్ కుమార్ కో శాధికారి మధిర మహే ష్, ప్రతినిధులు బి.శివ కుమార్,డి.సంతోష్ కుమార్ డి.లక్ష్మినారాయణ జి.మహేందర్,చాట్ల ఆనంద్ కుమార్,ఎం.నరేష



,సి.నర్సింగ్ రావు ఎం.దర్శన్ తదితరులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా బాలాజీనగర్ గణేషుడి లడ్డూ వేలం పాట,ఉత్సాహంగా నిమజ్జనం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సామ సురేందర్ రెడ్డి నేతృత్వంలో గణపతికి ప్రత్యేక పూజల నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరంవినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైనది. లడ్డు వేలం పాటలో బాలాజీనగర్ కాలనీ వాసులైన నరసింహ రూ.53 వేలకు గణేశ్ పెద్ద లడ్డూని దక్కించుకోవడం విశేషం.పద్మనాభనగర్ కాలనీకి చెందిన మహేష్ రూ.35 వేలకు చిన్న లడ్డూని దక్కించుకున్నారు.వేలం పాటలో అనేక మంది పాల్గొన్నప్పటికి,అదృష్టం కొద్దీ లడ్డూ వీరి ఇంటికి దక్కింది.అడిగి మల్లికార్జున్ కూతురు,వినయ్ లక్కీ డ్రాలో లడ్డు దక్కించుకున్న అదృష్టవం తులు.లడ్డు దక్కించుకోవడం దేవుని ఆశీస్సుల ఫలితం అని,వారి కుటుం బానికి గణపతి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అభినందించారు.

## మందమర్రిలో మరో సైబర్ మోసం




**బెల్లంపల్లి,సెప్టెంబర్7(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో మరోసారి భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది.ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..మూడో జోన్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఇంటర్నెట్లో లాభాల ఆశతో వెతికిన వెబ్సైట్ ద్వారా రూ.50 వేల లోన్ పొందాలని ప్రయత్నించాడు.అయితే ఫేక్ వెబ్సైట్లను నమ్ముకొని అతను ఇచ్చిన వ్యక్తిగత వివరాలను మోసగాళ్లు అపోహగా వాడుకున్నారు.ఈ వ్యవహారంలో ఆధార్ కార్డు,పాన్ కార్డు వంటి అత్యంత ప్రామాణికమైన డాక్యుమెంట్ల వివరాలను సైబర్ మోసగాళ్లు దొంగతనంగా సేకరించి,ఛార్జీల పేరుతో రూ.37,500 వసూలు చేసి యువకుడిని మోసం చేశారు.బాధితుడు కొంత కాలం తర్వాత లోన్ మంజూరు కాకపోవడంతో మోసపోయిన విషయం గ్రహించి స్థానిక పోలీస్ స్టేషన్ (పిఎస్) లో ఫిర్యాదు చేశారు.ఎస్ఐ రాజశేఖర్ మీడియాతోమాట్లాడుతూ. ఇలాంటి ఫేక్ వెబ్ సైట్లను నమ్ముకొని ప్రజలు మోసపోవద్దని మేము ప్రజలకు హెచ్చరించారు.ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లను మాత్రమే నమ్మి లావాదేవీలను చేయాలని సూచిస్తున్నామన్నారు.ఎవరైనా అనుమానాస్పద వెబ్సైట్ల ద్వారా వ్యక్తిగత వివరాలు ఇచ్చినట్లయితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని,ఆన్లైన్ లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలకు స్పష్టంగా చెప్పారు.ప్రస్తుతానికి కేసు నమోదు చేసుకుని,కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.ప్రజలు ఎలాంటి ఆన్లైన్ లావాదేవీలలో కూడా జాగ్రత్తగా వ్యవహరించి,అనుమానాస్పద వెబ్సైట్లను నమ్మకుండా ప్రభుత్వ సర్టిఫైడ్ వెబ్సైట్ల ద్వారా మాత్రమే వ్యవహారాలు జరిపించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## ఖదిజ్ఞాసి ఆత్మ సమర్పణ దీక్ష విరమణ







**అందోల్,సెప్టెంబర్7(సూర్య రేఖ)** అంబేద్కర్ భవన్ సంగారెడ్డిలో దీక్ష విరమణ కార్యక్రమం నిర్వహించారు.సంగారెడ్డి జిల్లా పరిధిలోని దీక్షాదారులను అందరినీ ఒకచోట కూర్చోబెట్టి ధ్యానసమాలోచనలో ఖదిజ్ఞాసి ధ్యాన ప్రక్రియచార్టును చూపిస్తూ ఖదిజ్ఞాసి 12 లక్ష్యాలు,లక్షణాల అవగాహన,అనువర్తన,సవరణ దిశగా ఖదిజ్ఞాసి ధ్యానం చేయించారు. ఖదిజ్ఞాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం,ఖధిజ్ఞాసి శివకుమార్ల చేతుల మీదుగా ఖదిజ్ఞాసి దీక్షాధారులులకు దీక్షామాలను తొలగించి అనంతరం జైభారత్ బ్యాడ్జిని ధరింపజేసి,జైభారత్ సాహిత్యాన్ని,జైభారత్ సంచిని,12 లక్ష్యాలతో కూడిన ఖదిజ్ఞాసి చతుశ్చక్ర ధ్యాన ప్రక్రియ జైభారత్ జండాను అందజేసి,దీక్షా విరమణ ప్రతిజ్ఞ చేశారు.దీక్షాదారులు వరుసగా తమ దీక్షానుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖధిజ్ఞాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకనగర్ శాఖ ఆధ్వర్యంలో గణనాధులకు ఘనంగా వీడ్కోలు





**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్,మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

**ఉప్పల్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ చిలుకానగర్ శాఖ కన్వీనర్ సంగీ స్వామి యాదవ్, కోకన్వీనర్లు తెలంగాణ సంపత్,దాసరి యాదగిరి, ముత్యాల కృష్ణారెడ్డి,మోత్కుపల్లి రాజేష్,ల ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో గణేష్ నిమజ్జన స్వాగత వేదికను ఏర్పాటు చేసి,11 రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనానికి బయలుదేరుతున్న అనేక గణనాథులకు స్వాగత వేదిక వద్ద పుష్పాలతో స్వాగతం తెలియజేస్తూ వీడ్కోలు తెలియజేస్తూ అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వాగత వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో భరతనాట్యం కూచిపూడి, కాకతీయుల కాలం నాటి పేరు నృత్యం,జానపద సంగీతం,జానపద నృత్యాలతో భక్తి పాటలతో కని విని ఎరుగని రీతిలో అత్యంత వైభవోపేతంగా అశేష భక్త జన సంద్రం మధ్యన స్వాగత వేదిక వద్ద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని తిలకించిన భక్తులు తమ అర్షద్వానాలతో కళాకారులను ఉరూతలూగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్,రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి,భాగ్యనగర్ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్లా ప్రభాకర్,బిజెపి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని,బాలచందర్ , మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ ,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిల్కానగర్ శాఖ కో-ఆర్డినేటర్ రామరాజు యాదవ్,తిరుపతి సత్యనారాయణ,ఆలే నరేందర్,స్థానిక చిల్కానగర్ వివిధ పార్టీ నాయకులు, పుర ప్రముఖులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ సంగీ స్వామి యాదవ్,కోకన్వీనర్లు ఈ స్వాగత వేదిక కార్యక్రమాల నిర్వహణకు సహకరించి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు,ధన్యవాదాలు తెలియజేశారు.

# అందరి సహకారంతోనే గణేశ నవరాత్రి ఉత్సవాలు విజయవంతం

**రాజేంద్రనగర్ సర్కిల్లో గణేష్ ఉత్సవాలను అధికారుల పూర్తి సహకారం..**

**హర్షం వ్యక్తం చేసిన భాగ్యనగర్ గణేష్ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)** అందరి సహకారంతోనే గణేశ్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతమయ్యాయని,నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా పూర్తయ్యిందని భాగ్యనగర్ గణేష్ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ మాట్లాడుతూ...నెల రోజులకుపైగా ఏర్పాట్ల కోసం శ్రమించిన జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్, పోలీస్,ట్రాఫిక్,ఆర్అండ్బీ,వాటర్ వర్క్స్,హెల్త్, ఐఅండ్పీఆర్, శానిటేషన్ తదితర అన్ని విభాగాల అధికారులు,సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా నిర్వహించడంలో అధికారులు చూపిన చొరవ మరువలేనిదని వై.శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు అన్ని శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట,పల్లె చెరువు వంటి ప్రధాన చెరువులతో పాటు ఇతర ప్రాంతాలలో నిమజ్జన ఏర్పాట్లను అధికారులు నిర్వహించడంలో సఫలీకృతం అయ్యారని అన్నారు. ఈ మేరకు సర్కిల్,జలమండలి విద్యుత్ రెవెన్యూ,పోలీసు వంటి ప్రధాన శాఖలతో పాటు ఇతర అధికారులు సైతం పూర్తి సహాయ సహకారాలను అందించడంలో అధికారులు చూపిన చొరవను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇదే స్ఫూర్తితో ఉత్సవాలను జరుపుకుంటామని అన్నారు. ఈ మేరకు ప్రతి ఏడాది అధికారులు సహాయ సహకారాలు అందించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ప్రధానంగా పోలీసు శాఖ నుంచి అన్ని రకాల సహాయ సహకారాలను అందించి ఉత్సవాలను ఘనంగా శాంతియుతంగా పూర్తిచేసేలా సహాయ సహకారాలు అందాయని కొనియాడారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి,డిసిపి శ్రీనివాస్,లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఇల్లగోని ప్రకాష్ గౌడ్ గణనాధులకు ఘనంగా వీడ్కోలు





**ఉప్పల్,సెప్టెంబర్ 07(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నల్ల చెరువు దగ్గర ఏర్పాటు చేసిన స్వాగత వేదికను సందర్శించిన భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రముఖులు సెంట్రల్ కమిటీ సభ్యులు రాఘవ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రావినూతల శశిధర్,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్,బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి,చిలకనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,లు సందర్శించి గణనాధులకు ఘనంగా వేడుకలు పలికారు. ఈ కార్యక్రమంలో, గొరిగె కృష్ణ మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, అరటికాయల భాస్కర్ శ్రీనివాస శర్మ, రావుల బాలకృష్ణగౌడ్ మారనేని ఫణిందర్,రెడ్డిగారి దేవేందర్ రెడ్డి,కొల్లు బాలరాజ్,సింగారం కార్తీక్ బోరంపేట మురళి,వర్కల రాజేందర్ గౌడ్, ఈదులకంటి నవీన్ చిలుగురి శ్రీకాంత్,తీగ వీటల్, దువ్వల రమేశ్,నామ శ్రవణ్,ఆకుల ఋషికేష్ శ్రీరామ్ అరటికాయల వంశి విజయ్ ఎర్ర వంశీ, నర్సింగ్ అఖిలేష్ శ్రీకాంత్ రాకేష్, రామ్ బాకీ,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో మిలాద్ ఉన్ నబి ఊరేగింపు

**సహాయ సహకారాలను అందించినందుకు ఘన సత్కార కార్యక్రమం**








**బెల్లంపల్లి,సెప్టెంబర్7(సూర్య రేఖ)** మహమ్మద్ ప్రవక్త జన్మదినం,మిలాద్ ఉన్ నబి మహోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ పవిత్ర ఉత్సవంలో క్రమశిక్షణను కాపాడుతూ పోలీస్ శాఖ ముఖ్యమైన భూమిక పోషించింది. సహాయ సహకారాలను అందించినందుకు ఏసీపీ రవికుమార్,బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్.హెచ్ఓ,సీనియర్ సివిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) శ్రీనివాస్ ను సత్కరించారు. బెల్లంపల్లి ముస్లిం సోదరులు,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అలీ కలిసి ఏసీపి రవికుమార్,ఎస్.హెచ్ఓ,సీఐ శ్రీనివాస్ అందరికీ ఘన సత్కారం పలికారు. మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ సల్లం వారిని స్మరించుకుంటూ ఊరేగింపును సజావుగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి, ప్రత్యేకంగా పోలీస్ శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సమగ్ర సేవలందిస్తూ,ప్రజల భద్రతను ఉత్సవాన్ని శాంతియుతంగా జరిగేలా చూసుకోవడం ఎంతో గొప్ప పని అని ముస్లిం సోదరులు,పార్టీ నాయకులు అభినందించారు.

## రూ.55 వేలకు లడ్డును దక్కించుకున్న పెండ్యాల అవ్యాంశ్ రామ్, అనయివ్ రామ్ లు




**రాజేంద్రనగర్,సెప్టెంబర్7(సూర్య రేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్లోని బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డును పెండ్యాల అవ్యాంశ్ రామ్,అనయివ్ రామ్ లు రూ.55 వేలకు దక్కించుకున్నారు.

## హైదర్గూడ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అసోసియేషన్ లడ్డూ రూ.1.70 లక్షల లడ్డూను దక్కించుకున్న చీరాల శ్యామ్,రేణుక,లు




**రాజేంద్రనగర్,సెప్టెంబర్07(సూర్యరేఖ)**అత్తాపూర్ డివిజన్ హైదర్గూడ లోని డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలం పాటతో పాటు నిమర్జన ఊరేగింపు ఘనంగా కొనసాగింది. 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుడి లడ్డూను స్థానిక ప్రాంతానికి చెందిన చీరాల శ్యామ్, రేణుకలు రూ. 1.70 లక్షలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి లడ్డూను అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బిల్లు రాలే



**మంచిర్యాల :** సొంతింటి కల నెరవేరుతుందనుకొని సంబురపడ్డ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిరాశే మిగులుతున్నది. యాప్‌లో ఆధార్ నంబర్లు, పేర్లు, ఇంటిపేర్లు తప్పుగా నమోదు చేశారన్న కారణాలతో బిల్లులు మంజూరు చేయకపోగా, వారంతా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవ్వాల్సి వస్తున్నది. బంగారం అమ్ముకొని.. అప్పులు తెచ్చి మరీ ఇంటి నిర్మాణానికి పెట్టగా పట్టించుకున్న నాథుడు లేకపోవడం ఆందోళనకు గురి చేస్తున్నది. ఈ విషయమై గట్టిగా మాట్లాడితే అధికార పార్టీ లీడర్లు ఏమంటారోనని భయపడి వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్క మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమస్యలే ఉన్నాయంటూ యంత్రాంగం చెప్పడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆధార్ తప్పుల సవరణలో జాప్యం**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన హౌసింగ్ వెబ్‌సైట్ సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తున్నారు. దీంతో పంచాయతీ సెక్రటరీలు, ఏఈలు యాప్‌లో వివరాలు నమోదు చేసినప్పుడు.. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయడానికి ముందు గతంలో నమోదు చేసిన వివరాల్లో ఏమైనా తప్పులుంటే ఇప్పుడు అది తీసుకోవడం లేదు. ఉదాహరణకు ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసినప్పుడు పంచాయతీ సెక్రటరీ వచ్చి ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయ్యాక వచ్చి.. మరోసారి ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు.

ఇదయ్యాక బేస్‌మెంట్ లెవల్‌లో హౌసింగ్ ఏఈ వచ్చి ఫొటో అప్‌లోడ్ చేయాలి. ఈ సమయంలో ఒకరు ఎంటర్ చేసిన వివరాలు.. తర్వాత ఎంటర్ చేసే వివరాలు మ్యాచ్ కాక సమస్యలు ఎదురవుతున్నాయి. ఆధార్ కార్డు నంబర్లలో తప్పులు, లబ్ధిదారుల పేర్లలో తప్పులుంటే యాప్ తీసుకోవడం లేదు. ఆధార్ తప్పులుంటే రిజెక్ట్ అని వస్తుంది. మండలాల్లోని ఎంపీడీవోల లాగిన్‌లో లబ్ధిదారుల పేర్ల వరకు కరెక్షన్ అవుతున్నాయి. కానీ లబ్ధిదారుగా భార్య ఉండి, భర్త ఆధార్ నంబర్ ఉంటే అది కరెక్షన్ చేసే అధికారం కేవలం కలెక్టర్‌లకే ఇచ్చారు. అక్కడ అవి కరెక్షన్ చేస్తున్నారు. ఇలా ఎంపీడీవో, కలెక్టర్ లాగిన్‌లో చేసిన తప్పుల సవరణ అప్‌డేట్ అవ్వడానికి సమయం పడుతుంది. కొన్నిసార్లు కలెక్టర్, ఎంపీడీవోల లాగిన్‌లలోనూ అవ్వడం లేదు.

ఇలాంటివి హైదరాబాద్ హౌసింగ్ డిపార్ట్‌మెంట్ టెక్నికల్ టీమ్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంతో జాప్యం జరుగుతుంది. నెలలకొద్దీ పెండింగ్ ఉండిపోతుంది. దీంతో క్షేత్రస్థాయిలో పనులు చేసినా లబ్ధిదారులకు బిల్లులు మంజూరు కావడం లేదు. బేస్‌మెంట్ లెవల్‌లో బిల్లులు మంజూరయ్యాక.. గోడలు కట్టిన సమయంలో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అయితే రెండో బిల్లు రావడం లేదు. ఇలా కొందరు లబ్ధిదారులకు ఒకటీ రెండు బిల్లులు రాగా, కొందరికి ఒక్క బిల్లు కూడా రాలేదు. ఈ సమస్యల పరిష్కారం తమ స్థాయిలో లేదని జిల్లా అధికారులు అంటున్నారు. మా లాగిన్‌లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు క్లీయర్ చేస్తున్నామని, హైదరాబాద్‌లోనే కావడం లేదని చెప్పుకొస్తున్నారు. లబ్ధిదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంటే ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

**ఫొటో క్యాప్చరింగ్‌లో తీవ్రమైన అలసత్వం..**

ఆధార్ మిస్ మ్యాచ్ సమస్యలకు తోడు ఫొటో క్యాప్చరింగ్ సైతం ఆలస్యమవుతుంది. ఇంటి నిర్మాణం మొదలు పెట్టాక బేస్‌మెంట్ వరకు పని పూర్తయితే ఆ ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేయాలి. అప్పుడు రూ.లక్ష బిల్లు వస్తుంది. రెండో దఫాలో గోడలు కట్టుకొని ఫొటో అప్‌లోడ్ చేస్తే మరో రూ.లక్ష బిల్లు వస్తది. మూడో దఫాలో స్లాబ్ నిర్మించి ఫొటో అప్‌లోడ్ చేస్తే మరో రూ.రెండు లక్షలు, ఇంటి నిర్మాణం మొత్తం పూర్తయ్యాక ఫొటో అప్‌లోడ్ చేస్తే మరో రూ.లక్ష వస్తాయి. కానీ ఫొటోలు క్యాప్చర్ చేసి, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంలో అధికారులు తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నారు. నిర్మాణం పూర్తిచేశామని లబ్ధిదారులు సమాచారం ఇచ్చినా నెలల తరబడి అధికారులు ఫొటో క్యాప్చర్ చేయడానికి రావడం లేదు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎక్కడికక్కడ వివిధ దశల్లో నిలిచిపోతున్నది.

ఇది చూసి ఇండ్లు మంజూరైన చాలా మంది మా కొద్దు.. ఈ ఇందిరమ్మ ఇండ్లు అంటూ సర్కారుకు అప్లికేషన్లు పెడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20శాతం నుంచి 30శాతం మంది ఇందిరమ్మ ఇండ్లలో జరుగుతున్న జాప్యాన్ని చూసి మాకు ఇందిరమ్మ ఇండ్లు వద్దని దరఖాస్తులు పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఆ వివరాలు వెల్లడించేందుకు మాత్రం వెనకడుగు వేస్తున్నారు. అందుకే తొలి, రెండో విడుతలో ఎంపికైన లబ్ధిదారుల సంఖ్యకు మొదలైన ఇండ్ల నిర్మాణ పనులకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. ఓ వైపు ఆధార్ మిస్ మ్యాచ్ సమస్యలు, మరోవైపు అధికారుల అలసత్వంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం అభాసుపాలయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. టెక్నికల్ సమస్యలు, బిల్లుల జాప్యంపై మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ ఉన్నతాధికారిని వివరణ కోరగా.. మా పరిధిలో చేయాల్సింది చేస్తున్నాం. హైదరాబాద్ స్థాయిలోనే సమస్యలున్నాయి. నేను చెప్పినట్లు మాత్రం రాయద్దంటూ చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకొని సమస్యలు పరిష్కరిస్తుందా.. లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

**బిల్లు వస్తదో.. రాదో అంటున్నరు**

మాది మంచిర్యాల జిల్లా భీమిని మండలం మల్లిడి గ్రామ పంచాయతీలోని దుబ్బగూడెం. మాకు మొదటి బిల్లు, రెండో బిల్లు వచ్చింది. మూడోది స్లాబ్ వేసుకున్నాక ఫొటో క్యాప్చర్ కాలేదు. స్లాబ్ వేసి మూడు నెలలవుతుంది. ఎందుకు ఫొటో తీయడం లేదని పదిహేను, ఇరవై రోజుల కింద కలెక్టర్ సార్ దగ్గరికి పోయి అడిగిన. నా పేరుపై ఇల్లు మంజూరైతే, యాప్‌లో మా భర్త ఆధార్ కార్డు నంబర్ కొట్టారంట. ఆ తప్పుతో నీకు డబ్బులు వస్తలేవు. బిల్లులు క్యాప్చర్ అయితలేవు అని చెప్పినుర. అప్పుడు హౌసింగ్ పీడీ సారు పది రోజుల్లో బిల్లు పడుతదన్నరు. పడకపోయే సరికి సోమవారం మళ్లోసారి కలెక్టర్‌ను కలిసిన. ఇంకా ఫొటోలు తీసుకెళ్లలేదని చెప్పిన.. దానికి ఆయన నువ్వు ఒక 50 మందిని తీసుకొని హైదరాబాద్‌కు పో.. ఫ్రీ బస్సే కదా.. మాతోని కావడం లేదు అన్నరు. అక్కడే ఉన్న హౌసింగ్ పీడీ మాట్లాడి వివరాలు అడిగారు. తప్పు ఎంటర్ చేస్తుంటే నువ్వు ఏం చేస్తున్నావని అడిగారు. దానికి నాకు సంబంధం లేదని చెప్పిన. కాసేపు వాగ్వాదం జరిగింది. ఈ రోజు మంగళవారం వచ్చి ఫొటో తీసుకున్నరు. బేస్‌మెంట్ వేసి, గోడలు కట్టాక స్లాబ్ ఫొటో తీయలేదు. పంచాయతీ సెక్రటరీని అడిగితే వచ్చి తీసుకుపోతరు మీరు ప్లాస్టరింగ్ చేసుకోమన్నడు. ఇవాళ ఫొటో తీసేందుకు వచ్చిన అధికారి ఏమో మీరు ప్లాస్టింగ్ ఎందుకు చేసింద్రు.. బిల్లు వస్తదో రాదో అంటున్నడు. తీరొక్క మాట మాట్లాడితే ఎట్లా. ఫొటోనైతే తీసుకెళ్లారు. ఇప్పటికైనా బిల్లు వస్తదో రాదో చూడాలి.

**బంగారం అమ్మిన.. అప్పు చేసిన..**

మాది కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం గిరవెల్లి గ్రామం. నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఇల్లు కట్టడం మొదలు పెడితేనే బిల్లులు వస్తాయని సార్లు చెప్పిన్రు. నా దగ్గర డబ్బులు లేకుండే. వచ్చిన అవకాశం వదులుకోవడం ఇష్టంలేక బంగారాన్ని అమ్మిన. రూ.50 వేలు వచ్చినయి. ఆ డబ్బుతో సలాక, సిమెంట్ కొన్న. పిల్లర్ల కోసం రంధ్రాలు తవ్వించిన. అప్పటికే పైసలన్నీ అయిపోయినయ్. బేస్‌మెంట్ దాకా కడితేనే బిల్లు వస్తద న్నరు. తప్పనిసరి పరిస్థితుల్లో మరో రూ.1.30 లక్షలు అప్పు తెచ్చి బేస్‌మెంట్ కట్టుకున్నా. ఇప్పటి దాకా బిల్లులు రాలే. ఆఫీసర్లు వచ్చి ఫొటోలు తీసుకుంటేనే బిల్లులస్త యంటున్నరు. వాళ్లు ఎప్పుడు వస్తరో.. బిల్లు ఎప్పుడు ఇస్తరో తెలియదు. ఆ వచ్చే బిల్లుతోని అప్పు తీరుతదో లేదో. బేస్‌మెంట్ దాకా ఇల్లు పూర్తయ్యిందని అధికారులకు సమాచారం ఇచ్చి 15 రోజులైతంది. ఇప్పటి దాకా రాకపాయే.

**ఫస్ట్ కొబ్బరి కాయ కొట్టింది మా ఇంటికే..**

మల్లిడి గ్రామంలో ఫస్ట్ మా ఇంటికే భూమి పూజ చేసింద్రు. ముగ్గుపోసి 40 కొబ్బరికాయలు కొట్టింద్రు. బేస్మెంట్ వరకు కట్టాక వచ్చి ఫొటో తీసుకున్నరు. బిల్లులు వెనుకాముందు పడుతయ్.. ముందైతే గోడలు పెట్టమంటే పెట్టినం. ఫొటోలు తీసుకెళ్లి నాలుగు నెలలైతంది. బిల్లు రాలేదు. ఏదో అప్రూవల్ రాలేదంటున్నారు. హైదరాబాద్ దగ్గర పెండింగ్ ఉన్నది. ఇంకా కొట్టలేదంటున్నరు. గోడలు లేపిన ఇంటికి బిల్లులు రాక మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పటికైనా వెంటనే బిల్లు మంజూరు చేయాలి.

# అక్రమంగా మొరం తవ్వుతున్న వాహనాలను పట్టుకున్న గ్రామస్థులు



**లక్ష్మణ చంద:** నిర్మల్ జిల్లా లక్ష్మణచంద మండలం పారుపెల్లి గ్రామంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్న తరలిస్తున్న వాహనాలను గ్రామస్థులు పట్టుకున్నారు. గ్రామ శివారులోని భీమన్న గుట్ట గోసం గుట్ట 0 లను పూర్తిగా ధ్వంసం చేస్తున్నారని ఆరోపిస్తూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారుపెల్లి గ్రామాన్ని ఆనుకొని ఉన్న భీమన్న గుట్ట , గోసం గుట్టలను రెవెన్యూ అధికారుల సహాయంతో ఇతర గ్రామస్థులు అక్రమంగా పట్టాలు చేసుకున్నారని ఆరోపించారు. ఈ గుట్టలలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. అక్రమ దందా చేస్తున్న వారికి అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు . గతంలో అనేకసార్లు తహసీల్దార్‌కు వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. శనివారం భీముని గుట్ట సమీపంలో అక్రమ మొరంతవ్వకలు జరుగుతున్నాయని తెలుసుకున్న గ్రామస్థులు సంఘటన స్థలానికి వెళ్లి అక్రమ మొరం తవ్వుతున్న జేసీబీతో పాటు రెండు ట్రాక్టర్లను పట్టుకొని గ్రామంలోనికి తీసుకువచ్చారు. అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు . జిల్లా స్థాయి అధికారులు స్పందించి విచారణ జరిపి అక్రమంగా మొరంతవ్వుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులు పట్టుకున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు అక్రమంగా చేసిన పట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్ నాయకులు గోవర్ధన్ సాగర్ రెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు. లక్ష్మణ చందా మండలం పారుపల్లి శివారులో మొరం తవ్వకాల కోసం ఎవరికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని వెల్లడించారు. పట్టుకున్న వాహనాలపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## మైలార్దేవుపల్లి డివిజన్ టాటా నగర్ లో అగ్ని ప్రమాదం


**రాజేంద్రనగర్ :** ఓ ప్లాస్టిక్ గోడౌన్ లో ఒక్కసారిగా మంటలు ఎగిసపడి దట్టమైన పొగ వ్యాప్తించిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టాటా నగర్ లో చోటు చేసుకుంది. టాటా నగర్ లోని పాడు పడ్డ ప్లాస్టిక్ గోడౌన్ లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో దట్టమైన పొగ వ్యాపించాయి. దినితో స్థానికులు తీవ్ర ఆందోళన గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని టాటా నగర్ లో ఓ ప్లాస్టిక్ గోడౌన్లో అగ్నిపర్వతం జరిగిందని సమాచారం రావడంతో వెంటనే రాజేంద్రనగర్ ఫైర్ సిబ్బంది, చంద్రాయన్ గుట్ట ఫైర్ సిబ్బంది రెండు ఫైరింగ్ ఇంజన్లతో మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. ఆదివారం కావడంతో ఆ ప్లాస్టిక్ గోడౌన్లో కూడా ఎవరు మనుషులు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందన్నారు. గత కొంతకాలంగా ఈ ప్లాస్టిక్ కూడా బందు చేశారని యజమాని తెలిపారు అన్నారు. గోడౌన్ లో ఉన్న ప్లాస్టిక్ ముడి సరుకు అంత కాలిపోయిందని అన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని ఆస్తి నష్టం మాత్రమే జరిగిందన్నారు. ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## అరాంఘర్ రైల్వే బ్రిడ్జిని పరిశీలించిన అధికారులు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్7(సూర్య రేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి అరంఘర్ చౌరస్తా రైల్వే బ్రిడ్జి కింద,మేజర్ వాటర్ గోయింగ్ పాయింట్ ను అధికారులు ఆదివారం పరిశీలించారు.కాగా స్థానికంగా వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ప్రధానంగా కింద గత కొన్ని సంవత్సరాలుగా నాలాలలో పూర్తిగా మట్టిపేరుకుపోవడం కారణంగా అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి కింద చిన్నపాటి వర్షానికి కూడా వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారని గుర్తించారు. గత నెల హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైడ్రా అడిషనల్ డైరెక్టర్ పాపయ్య ఏడిఎఫ్ఓ యజ్ఞ నారాయణ,ఎస్ఎఫ్ఓ చంద్రశేఖర్ రెడ్డి,అరంఘర్ రైల్వే బ్రిడ్జిని పరిశీలించి మాన్సూన్ నిమర్జెన్సీ టీం హైడ్రా బృందాలను ఏర్పాటు చేశారు.నాళాలలో పేరుకుపోయిన మట్టిని పూర్తిగా తొలగించారు.వర్షం వస్తే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా శాశ్వత మార్గం మనసు ఎమర్జెన్సీ టీం హైడ్రా ఎస్ఎఫ్ఓ చంద్రశేఖర్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తూ ఇక్కడ పరిస్థితులు ఆరా తీశారు.నాలాలో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని ఆదేశించారు.గత నెలలో ఐదు సెంటీమీటర్ల వర్షానికి ట్రాఫిక్ జామ్ భారీగా ఏర్పడింది ఇటీవల 10 సెంటీమీటర్ల వర్షం పడినా కానీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా మాన్సూన్ ఎమర్జెన్సీ టీం హైడ్రా వాహనదారులకు క్లియర్ చేశారు.హైడ్రా మార్షల్ రాములు,సూపర్వైజర్ల బృందాలతో రాజేంద్రనగర్ వార్డు శాస్త్రీ పురం వార్డు,మైలార్ దేవ్ పల్లి వార్డులు టీమ్స్ కలిసి కొన్ని సంవత్సరాలుగా నాలాలలో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తూ ప్రజలకు మోక్షం కలిగేలాగా చేశారు.మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ హైడ్రా రాజేంద్ర ॱనగర్ సర్కిల్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో పెన్షన్ పెంపుకై మహా గర్జన సన్నాహక సదస్సు




**శేరిలింగంపల్లి :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పటాన్ చెరువు నియోజకవర్గం లోని తెల్లాపూర్ మున్సిపాలిటీ, ఆర్.సి పురం మండలం,కొల్లూరు గ్రామం లోని బి ఆర్ జీ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల,వృద్ధుల వితంతువుల మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించడం జరిగింది. వికలాంగులకు 6 వేలు పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు 4 వేలు పెంచుతామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టి, మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేసారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా గుండె జబ్బు పిల్లల ప్రాణదాత, వికలాంగుల ఆత్మ బంధువు, వృద్ధులు, వితంతువుల పెద్ద కొడుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేశారు.ఈ కార్యక్రమంలో వై ప్రమోద్ మాదిగ, అధ్యక్షుడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, కొల్లూరు గ్రామంబీ విఎస్ రాజు మాదిగ, ఇంచార్జి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి %డ% ఎం ఎస్ పి, సంగారెడ్డిబీ తదితరులు పాల్గొన్నారు. పటాన్ చెరువు నియోజకవర్గం లోని ఉన్న వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు,ఒంటరి మహిళలు, పెన్షన్ పెంపుకై వేలాదిగా తరలి వచ్చారు.

## రాజీవ్ గృహకల్పాలో మోగిన సంక్షేమ సంఘం ఎన్నికల నగార




**కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్పా సముదాయంలో స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికల నగార మోగింది. అందులో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో నామినేషన్ల దాఖలు,9వ తేది నామినేషన్ల ఉపసంహరణ, 14వ తేదీన ఎన్నికల ప్రక్రియ మరియు గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుంది. అందులో భాగంగా సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి ఆదివారం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. భాగంగా ఆదివారం స్థానిక నివాసి తల్లోజు శ్రీనివాస్ ఆచారి అధ్యక్ష పదవికి,లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమ సంఘం ఎన్నికల్లో స్థానిక కాలనీ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధానంగా రాజీవ్ గృహకల్ప సముదాయంలో చాలకాలంగా నెలకొన్న నీటి సమస్యను పరిష్కారించి ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నెలరోజుల్లోపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.దాంతో పాటు కాలనిలో నెలకొన్న డ్రైనేజీ, విద్యుత్ వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. అంతేకాకుండా ఆలయాల అభివృద్ధి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు పరిష్కరించని యెడల స్వచ్ఛందంగా అధ్యక్ష, కార్యదర్శుల పదవికి రాజీనామా చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. కాబట్టి నమ్మకంతో తమ క్యార్డర్ ని గెలిపించాలని కాలనీ ప్రజలను అభ్యర్థించారు.

# బిజినెస్

## జీఎస్టీ 2.0 ఎఫెక్ట్:
## రూ.2 లక్షలు తగ్గిన ఫేమస్ కారు ధర



జీఎస్టీ సమావేశం తరువాత వచ్చిన ప్రతిపాదనలు.. కార్ల రేట్లను తగ్గేలా చేశాయి. సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ అమలులోకి వస్తుంది. ఈ తరుణంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన వాహనాల ధరలు భారీగా తగ్గుతాయని.. కొత్త ధరలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించింది. ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గింపు.. వినియోగదారులకు ప్రయోజనాన్ని కలిగిస్తుంది. దీంతో భారతదేశం అంతటా ఉన్న హ్యుందాయ్ కస్టమర్లు తమకు ఇష్టమైన హ్యుందాయ్ మోడళ్లను మరింత అందుబాటులో ఉన్న ధరలకు కొనుగోలు చేయగలరు. ఈ పండుగ సీజన్‌లో బ్రాండ్ కార్ల సేల్స్ పెరుగుతాయి. ప్యాసింజర్ వాహనాలపై జీఎస్టీ తగ్గించడానికి.. భారత ప్రభుత్వం తీసుకున్న దూరదృష్టితో కూడిన చర్యను మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని.. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ 'అన్సూ కిమ్' అన్నారు. ఈ సంస్కరణ ఆటోమోటివ్ పరిశ్రమకు ప్రోత్సాహాన్ని ఇస్తుంది. భారతదేశం వికసిత్ భారత్ మార్గంలో పాయిస్తున్నప్పుడు.. ఆటోమొబైల్ రంగం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. జీఎస్టీ 2.0 అమలుతో.. హ్యుందాయ్ టక్సన్ కారు ధర గరిష్టంగా రూ. 2,40,303 వరకు తగ్గింది. గ్రాండ్ ఐ10 నియోస్ ధర రూ. 73,808 తగ్గింది. మోడల్ వారీగా తగ్గిన ధరలు ఎలా ఉన్నాయంటే..

గ్రాండ్ ఐ 10 నియోస్: రూ.73,808

ఆరా: రూ.78,465 ఎక్స్టర్: రూ.89,209 ఐ20: రూ.98,05 ఐ20 ఎన్ లైన్: రూ.1,08,116 వెన్యూ: రూ.1,23,659 వెన్యూ ఎన్ లైన్: రూ.1,19,390 వెర్నా: రూ.60,640 క్రెటా: రూ.72,145 క్రెటా ఎన్ లైన్: రూ.71,762 అల్కాజార్: రూ.75,376 టక్సన్: రూ.2,40,303

# జీఎస్టీ తగ్గింపుతో భారత కంపెనీల ఆదాయం 7 శాతం పెరుగుతుంది

ఈ ఆర్థిక సంవత్సరంలో భారత కంపెనీల ఆదాయం 6 నుంచి 7 శాతం పెరగబోతోందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజా రిపోర్ట్ చెబుతోంది. ఇందుకు కారణం గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ రేట్ల తగ్గింపు. దీంతోపాటు ఈ నివేదికలో కీలక విషయాలను ప్రస్తావించింది. అవేంటో ఇక్కడ చూద్దాం.

ప్రముఖ రేటింగ్ సంస్థ క్రిసిల్ ఇంటెలిజెన్స్ తాజాగా కీలక విషయాలను ప్రకటించింది. భారత్‌లో కార్పొరేట్ కంపెనీల ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరం 6–7 శాతం పెరిగే అవకాశముందని తెలిపింది. దీనికి ప్రధాన కారణం వస్తు, సేవల పన్ను రేట్లు తగ్గించడమే. వస్తువుల ధరలు తగ్గితే వినియోగదారులు రిలీఫ్ పొందుతారు, దీంతో కంపెనీలు అమ్మకాలు పెంచుకుంటాయి, ఆ క్రమంలో దేశ ఆదాయం కూడా పెరుగుతుందని వెల్లడించింది.




**వినియోగదారులకు గుడ్ న్యూస్**

జీఎస్టీ తగ్గింపు వల్ల కన్జ్యూమర్ డ్యూరబుల్స్ (ఇలాగే ఫ్రిజ్, టీవీ, ఏసీ వంటివి), ఆటోమొబైల్స్ రంగాల్లో ధరలు తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ చెబుతోంది. దీని వల్ల వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా పండుగలు, పెళ్లిళ్ల సీజన్ వస్తుండటంతో ఇది బాగా ఉపయోగపడుతుందని అంచనా.

**కంపెనీలకు లాభాలు**

కంపెనీల ఆదాయం పెరుగుతుందన్నా, లాభాలు మాత్రం పెద్దగా పెరగక పోవచ్చని రిపోర్ట్ చెబుతోంది. కారణం, జీఎస్టీ యాంటీ ప్రాఫిటీరింగ్ నిబంధన. అంటే కంపెనీలు పన్ను తగ్గిన ప్రయోజనాన్ని వినియోగదారులకు మళ్లీ ఇచ్చేలా చూడాలి. అంటే ఆ లాభాన్ని వాళ్ల దగ్గరే పెట్టుకోవద్దని కేంద్రం సూచించింది.

**ఎయిర్ లైన్స్ రంగం**

ఎయిర్ లైన్స్ విషయానికి వస్తే ఎకానమీ క్లాస్ టిక్కెట్లపై జీఎస్టీ రేటు గతం మాదిరిగానే 5 శాతం ఉంది. కానీ బిజినెస్ క్లాస్, ఫస్ట్ క్లాస్ టిక్కెట్లపై 12 శాతం నుంచి 18 శాతానికి పెంచారు. డొమెస్టిక్ ఎయిర్‌లైన్స్ ఆదాయంలో 92 శాతం ఎకానమీ క్లాస్ నుంచే వస్తుంది. కాబట్టి ఈ పెరుగుదల పెద్దగా ప్రభావం చూపదని రిపోర్ట్ చెప్పింది.

**ఆటోమొబైల్ రంగం**

ఇంజిన్ సామర్థ్యం 350 సీసీకి లోపల ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్టీ తగ్గడంతో (ఇవి మార్కెట్‌లో దాదాపు 90 శాతం ఉంటాయి), వీటి ధరలు తగ్గి అమ్మకాలు పెరగొచ్చని అంచనా.

**వ్యవసాయ రంగం**

వ్యవసాయ రంగానికి సంబంధించి జీఎస్టీ తగ్గితే వ్యాపారం మరింత సులభంగా కొనసాగుతుంది. ఇది కొన్ని సబ్‌సెక్టర్లు, గ్రామీణ మార్కెట్లలో డిమాండ్ పెరగడానికీ అవకాశం ఉంటుంది.

**నిర్మాణ రంగం**

సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్స్‌పై జీఎస్టీ తగ్గింది. దీని వల్ల బిల్డింగ్ ఖర్చులు తగ్గుతాయి. ఫలితంగా, మధ్యతరగతి కుటుంబాలు తమ డ్రీమ్ హౌస్‌కి కొంచెం ఎక్కువ సౌకర్యాలు కలిపే అవకాశం ఉంది.

**హోటల్ రంగం**

రూ. 7,500 లోపు హోటల్ గదులపై జీఎస్టీ రేటు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. ఇది హోటల్, ట్రావెల్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలకు ఊరటనిస్తుందని చెప్పవచ్చు. మొత్తానికి జీఎస్టీ మార్పులు అన్ని రంగాల మీద సానుకూల ప్రభావం చూపుతాయని క్రిసిల్ రిపోర్ట్ చెబుతోంది. వినియోగదారులకు రిలీఫ్, కంపెనీలకు అవకాశంగా మారనుంది.

# పసిడి పరుగో..పరుగు



**న్యూఢిల్లీ :** బంగారం భగ..భగ మండుతున్నది. ఇప్పటికే లక్ష రూపాయల పైకి చేరుకున్న పుత్తడి రోజుకొక గరిష్ఠ స్థాయిని తాకుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ ఉండటంతోపాటు దేశీయంగా పండుగ సీజన్ కూడా తోడవడంతో పుత్తడి పరుగు పందెంలో విజేతగా నిలుస్తున్నది. ప్రస్తుతం రూ.1.08 లక్షల స్థాయిలో కదలాడుతున్న గోల్డ్ ధర త్వరలో రూ.1.10 లక్షలు అధిగమించే అవకాశాలున్నాయని బులియన్ వర్తకులు చెబుతున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ తులం ధర రూ.850 అధికమై రూ.1,08,620కి చేరుకోగా, 22 క్యారెట్ ధర రూ.800 పెరిగి రూ.99,600 పలికింది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ పదిగ్రాముల బంగారం ధర రూ.870 అధికమై రూ.1,08,490 పలికింది. అంతకుముందు ఇది రూ.1,07,620గా ఉన్నది. అలాగే 22 క్యారెట్ తులం ధర రూ.800 ఎగబాకి రూ.98,650 నుంచి రూ.99,450 పలికింది. మొత్తం మీద గడిచిన నెల రోజుల్లో గోల్డ్ ధర రూ.7,500 ఎగబాకినట్టు అయింది. వచ్చే రెండువారాల్లో అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన అతి విలువైన లోహాల వైపు మళ్లించడంతో వీటి ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. బంగారంతోపాటు వెండి పరుగులు పెడుతున్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నది. ఇదే క్రమంలో శనివారం కిలో ధర మరో రూ.2 వేలు ఎగబాకి రూ.1,38,000కి చేరుకున్నది. రిటైల్ మార్కెట్‌తోపాటు ఎంసీఎక్స్ ఫ్యూచర్ మార్కెట్లోనూ పుత్తడి రాకెట్ వేగంతో దూసుకుపోతున్నది. ఈ నెల మొదటి నుంచి ఇప్పటివరకు ఎంసీఎక్స్ ఫ్యూచర్ మార్కెట్లో తులం ధర రూ.3 వేలు ఎగబాకి రూ.1,06,856కి చేరుకున్నది.

# స్పోర్ట్స్

## అమందకు మరోసారి గుండెకోత..
## రెండోసారి ఛాంపియన్‌గా సబలెంకా

యూఎస్ ఓపెన్‌లో టాప్ సీడ్ అరీనా సంబలెంకా చరిత్ర సృష్టించింది. ఈ మెగా టోర్నీ చరిత్రలో వరుసగా రెండోసారి ట్రోఫీని అందుకున్న రెండో క్రీడాకారిణిగా రికార్డు నెలకొల్పింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో అమెరికాకు చెందిన అమందా అనిసిమోవాను ఓడించింది సబెలంకా. దాదాపు గంట 34 నిమిషాలు జరిగిన పోరులో మట్టికరిపించింది. వరుస సెట్లలో జోరు చూపించిన ఆమె ప్రత్యర్థి గ్రాండ్‌స్లామ్ కలను కల్లలు చేసింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా యూఎస్ ఓపెన్‌లో అడుగుపెట్టిన సబలెంకా ఆద్యంతం అదరగొట్టింది. సెమీ ఫైనల్లో బలమైన జెస్సికా పెగులాను ఓడించి ఆత్మవిశ్వాసం కూడగట్టుకున్న ఈ బెలారస్ భామ టైటిల్ పోరులోనూ తన తడాఖా చూపించింది. రెండు సెట్లలోనూ అమందను నిలువరించి 6–3, 7–6(3)తో గెలుపొందింది సబలెంకా. దాంతో.. వరుసగా రెండో గ్రాండ్‌స్లామ్ ఫైనల్ చేరినా అమందకు నిరాశ తప్పలేదు. విన్నింగ్ పాయింట్ సాధించిన తర్వాత సబలెంకా కోర్టులోనే మోకాళ్లపై కూర్చుండిపోయింది. తద్వారా వెటరన్ సెరీనా విలియమ్స్ తర్వాత వరుసగా రెండో టైటిల్ సాధించిన రికార్డు సొంతం చేసుకుందీ విజేత. అమెరికా నల్ల కలువగా పేరొందిన సెరీనా 2013, 2014లో యూఎస్ ఓపెన్ ట్రోఫీని ముద్దాడింది. 'ఈ సీజన్‌లో నేను ఆడిన ఫైనల్స్‌లో ఇదే చాలా కష్టమైనది. ఈసారి టైటిల్ గెలుపొందడానికి చాలా విషయాలను అధిగమించాలని అనుకున్నా. కష్టపడితే విజయం తథ్యమనే విషయం నాకు బాగా తెలుసు. ఈ సీజన్‌లో గ్రాండ్‌స్లామ్ టైటిల్ అందుకోవడానికి నేను అర్హురాలిని. అందుకే.. మ్యాచ్ పాయింట్ సాధించగానే భావోద్వేగానికి లోనయ్యాను. ట్రోఫీని నిలబెట్టుకోవడంతో పాటు.. అద్భుతంగా ఆడడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. నా ఎమోషన్స్‌ను అదుపులో ఉంచుకోవాలంటే టైటిల్ నెగ్గాలని భావించాను. అనుకున్నట్టే ఛాంపియన్ అయ్యాను. ప్రస్తుతం నన్ను చూసుకొని నేను చాలా గర్వపడుతున్నా' అని వెల్లడించింది సబలెంకా. వింబుల్డన్ ఫైనల్లో ఇగా స్వియాటెక్ చేతిలో ఓడిన అమంద.. ఇప్పుడు సబలెంకా ధాటికి మరోసారి రన్నరప్‌తో సరిపెట్టుకుంది.



## ఆసియా కప్ జట్టులో నో ప్లేస్..
## సత్తా చాటిన యశస్వి జైస్వాల్




ఆసియా కప్ 2025 ప్రధాన జట్టులో (స్టాండ్‌బైగా ఎంపిక) చోటు దక్కించుకోలేకపోయిన టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ దులీప్ ట్రోఫీలో సత్తా చాటాడు. ఈ టోర్నీలో వెస్ట్ జోన్‌కు ఆడుతున్న జైస్వాల్.. సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో రాణించాడు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనా (4).. సెకెండ్ ఇన్నింగ్స్‌లో మెరుపు అర్ధ సెంచరీతో (70 బంతుల్లో 64బీ 3 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరిశాడు. రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ రాణించినా అతని జట్టు చేతుల్లో నుంచి మ్యాచ్ జారిపోయేలా కనిపిస్తుంది. సెంట్రల్ జోన్ బ్యాటర్లు అద్భుతంగా బ్యాటింగ్ చేసి తొలి ఇన్నింగ్స్ లీడ్ సాధించారు. ఒక వేళ మ్యాచ్ డ్రా అయిన పక్షంలో తొలి ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగానే విజేతను నిర్ణయిస్తారు. అదే జరిగితే సెంట్రల్ జోన్ ఫైనల్స్‌కు చేరుతుంది. తొలి ఇన్నింగ్స్‌లో 600 పరుగులు చేసిన సెంట్రల్ జోన్ 162 పరుగుల కీలక ఆధిక్యాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్ట్ జోన్.. రుతురాజ్ గైక్వాడ్ (184) భారీ సెంచరీతో కదంతొక్కడంతో 438 పరుగులు చేసింది. తనుశ్ కోటియన్ (76), కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ (64) అర్ధ సెంచరీలతో రాణించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సెంట్రల్ జోన్.. ఒక్క ఆటగాడు కూడా సెంచరీ చేయకపోయినా 600 పరుగుల భారీ స్కోర్ చేసింది. దనిశ్ మాలేవార? (76), షుభమ్ శర్మ (96), కెప్టెన్ రజత్ పాటిదార్ (77), ఉపేంద్ర యాదవ్ (87), హర్ష్ దూబే (75), సరాన్ష్ జైన్ (63 నాటౌట్) అర్ధ సెంచరీలతో రాణించారు. 162 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్ట్ జోన్ నాలుగో రోజు రెండో సెషన్ సమయానికి 4 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో రుతురాజ్ (16) విఫలం కాగా.. తనుశ్ కోటియన్ (1), షమ్స్ ములానీ (1) క్రీజ్‌లో ఉన్నారు. సెంట్రల్ జోన్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు వెస్ట్ జోన్ ఇంకా 30 పరుగులు వెనుకపడి ఉంది.

## చరిత్ర సృష్టించిన జింబాబ్వే ప్లేయర్..
## కోహ్లి, స్కైను వెనక్కునెట్టి ప్రపంచ రికార్డు




అంతర్జాతీయ టీ20ల్లో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా చరిత్ర సృష్టించాడు. ఐసీసీ ఫుల్ మెంబర్స్ దేశాల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు అందుకున్న ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లి, భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను వెనక్కు నెట్టాడు. నిన్న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకోవడంతో ఈ ఘనత సాధించాడు. ఈ అవార్డుతో అంతర్జాతీయ టీ20ల్లో రజా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుల సంఖ్య 17కు చేరగా.. కోహ్లి, స్కై 16 వద్ద ఉన్నారు. ఓవరాల్‌గా (ఐసీసీ సభ్య దేశాలన్నీ) అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుల రికార్డు మలేసియా ఆటగాడు విరన్‌దీప్ సింగ్ (22) పేరిట ఉంది. అంతర్జాతీయ టీ20ల్లో సికందర్ రజా హవా గత కొంతకాలంగా కొనసాగుతుంది. ఈ ఫార్మాట్‌లో అతను 39 ఏళ్ల లేటు వయసులోనూ ఇరగదీస్తున్నాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ సత్తా చాటుతూ, తన దేశం కాని దేశానికి వన్నె తెస్తున్నాడు. రజా పాకిస్తాన్‌లో పుట్టి, జింబాబ్వే తరఫున అంతర్జాతీయ కెరీర్‌ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. 2013లో అంతర్జాతీయ టీ20 కెరీర్ మొదలుపెట్టిన రజా.. 12 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో ఘనతలు సాధించి, టాప్ ఆల్‌రౌండర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. వ్యక్తిగతంగా సత్తా చాటుతూనే, కెప్టెన్‌గా జింబాబ్వేకు చిరస్మరణీయ విజయాలు అందిస్తున్నాడు. తాజాగా అలాంటి ప్రదర్శనే మరోసారి చేసి, తమ కంటే చాలా రెట్లు పటిష్టమైన శ్రీలంకను చిత్తు చేయడంలో ముఖ్యపాత్ర పోషించాడు. స్వదేశంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో నిన్న (సెప్టెంబర్ 6) జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్‌లో సత్తా చాటి తన జట్టుకు అదిరిపోయే విజయాన్నందించాడు. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం? 11 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన రజా.. శ్రీలంకను 80 పరుగులకే కుప్పకూల్చడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో జింబాబ్వే శ్రీలంకను 5 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది.



# 'సైమా 'లో సత్తా చాటిన 'కమిటీ కుర్రోళ్లు'

'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025'(సైమా) లో 'కమిటీ కుర్రోళ్లు' సినిమా సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ యాక్టర్ గా సందీప్ సరోజ్ కి సైమా అవార్డు వచ్చింది. నిర్మాతగా తొలి ఫీచర్ ఫిల్మ్‌తోనే నిహారిక టాలీవుడ్‌లో ఓ హిస్టరీని క్రియేట్ చేసినట్టు అయింది. ఈ మూవీకి యదు వంశీ డైరెక్టర్‌గా, ఎదురురోలు రాజు సినిమాటోగ్రఫర్‌గా, అనుదీప్ దేవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన ఈ చిత్రం గతేడాది ఆగస్ట్‌లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ. 24.5 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. దీంతో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక? అవార్డులను సొంతం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా, దర్శకుడు యధు వంశీకి ఉత్తమ తొలి దర్శకుడిగా అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా గామా అవార్డుల్లోనూ 'కమిటీ కుర్రోళ్లు' సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌గా యదు వంశీకి గామా అవార్డులు వచ్చాయి.

# హాట్ హాట్‌గా జూనియర్ ఐశ్వర్యారాయ్..

## స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!

ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్లు, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.





హాట్ హాట్‌గా జూనియర్ ఐశ్వర్యారాయ్.. స్నేహ ఉల్లాల్ మళ్లీ వచ్చేసింది..!

ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఒమన్ సుందరి స్నేహ ఉల్లాల్. మెస్మరైజింగ్ లుక్, మెరిసే కళ్లతో జూనియర్ ఐశ్వర్యారాయ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ పలు తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగులో చివరగా 2013లో యాక్షన్ 3డీ మూవీలో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీ సినిమాలతో బిజీగా ఉంది. అయితే చాలా కాలంగా టాలీవుడ్‌లో కనిపించని ఈ బ్యూటీ తాజాగా బికినీలో అందాలు ఆరబోస్తూ నెట్టింట పోస్ట్ చేసిన ఫొటోలు హాట్ టాపిక్‌గా మారాయి. బ్లాక్ బికినీలో హాట్ హాట్‌గా హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. పిల్లి కళ్ల సుందరి స్నేహ ఉల్లాల్ డార్క్‌షేడ్స్‌లో మెస్మరైజ్ చేస్తూ నెటిజన్లు, కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తోంది. మియావ్ (పిల్లి కూత).. అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. అందాల హద్దులు చెరిపేసిన ఈ బ్యూటీ మరి తెలుగులో ఏదైనా సినిమా అనౌన్స్‌మెంట్ చేయనుందా..? ఏంటి అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

## స్వాతిముత్యం డైరెక్టర్‌తో సంతోష్ శోభన్ కామెడీ ఎంటర్‌టైనర్



గోల్కొండ హైస్కూల్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై లీడ్ రోల్‌లో డెబ్యూ ఇచ్చి అందరినీ సర్‌ప్రైజ్ చేశాడు సంతోష్ శోభన్. కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులకు వినోదాన్ని అందించే ప్రయత్నంలో ఎప్పుడూ ముందుంటాడు సంతోష్ శోభన్. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నా సంతోష్ శోభన్‌కు ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం పడటం లేదు. ఇదిలా ఉంటే ఈ యంగ్ యాక్టర్ స్వాతిముత్యం ఫేం లక్ష్మణ్ కే కృష్ణ డైరెక్షన్‌లో సినిమాకు సంతకం చేశాడు. లక్ష్మణ్ కే కృష్ణ చాలా రోజులకు సంతోష్ శోభన్‌కు సెట్టయ్యే కథాంశంతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడట. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈ ప్రాజెక్ట్ వచ్చే నెలలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రాన్ని 2026 వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతుందట. బెల్లంకొండ గణేశ్‌ను పరిచయం చేస్తూ తెరకెక్కించిన స్వాతిముత్యం విక్కీ డోనర్ లైన్‌లో సాగుతూ ప్రేక్షకుల నుంచి మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సపోర్ట్‌తో సినిమా చాలా మంది ప్రేక్షకులకు రీచ్ అవ్వగా.. భావోద్వేగపూరిత అంశాలను హ్యాండిల్ చేయడంలో లక్ష్మణ్ కే కృష్ణ సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. కాగా ఇదిలా ఉంటే సంతోష్ శోభన్ ఇప్పటికే మూడు సినిమాలను లైన్‌లో పెట్టాడు. కపుల్ ఫ్రెండ్లీ, జోరుగా హుషారుగా షికారు పోదామా సినిమాలతోపాటు మరో ప్రాజెక్ట్‌ను కూడా ఓకే చేశాడు.

# తమిళం, మలయాళ విజేతలు వీళ్లే!



దుబాయ్ వేదికగా 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (సైమా) వేడుక ఘనంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు తమిళ, మలయాళ చిత్రాలకు అవార్డులు అందజేశారు నిర్వాహకులు. కోలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా అమరన్, మలయాళం నుంచి ఉత్తమ చిత్రంగా 'మంజుమ్మల్ బాయ్స్' ఎన్నికయ్యాయి. ఇక తమిళ్‌లో ఉత్తమ నటి అవార్డ్‌ను అమరన్‌కు గాను సాయి పల్లవికి లభించింది. ఉత్తమ నటుడిగా 'పృథ్వీరాజ్ సుకుమారన్' (ది గోట్ లైఫ్) నిలిచాడు. తమిళంలో అమరన్, మహారాజా, లబ్బర్ పండు చిత్రాలకు, మలయాళంలో ది గోట్ లైఫ్ చిత్రానికి అత్యధిక అవార్డులు వచ్చాయి.

'సైమా' విజేతలు (కోలీవుడ్)
ఉత్తమ చిత్రం : అమరన్
ఉత్తమ దర్శకుడు: రాజ్ కుమార్ పెరియసామి(అమరన్)
ఉత్తమ నటి : సాయి పల్లవి(అమరన్)
ఉత్తమ విలన్ : అనురాగ్ కశ్యప్(మహారాజా)
ఉత్తమ సంగీత దర్శకుడు : జీవీ ప్రకాశ్ (అమరన్)
ఉత్తమ కమెడియన్ : బల శరవణన్(లబ్బర్ పందు)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : కార్తి (మెయ్యజగన్)
ఉత్తమ నటి(క్రిటిక్స్): దుషారా విజయన్ (రాయన్)
ఉత్తమ దర్శకుడు(క్రిటిక్స్): నిథిలన్ సామినాథన్(మహారాజ)
ఉత్తమ నూతన దర్శకుడు: తమిళరాసన్(లబ్బర్ పందు)

'సైమా' విజేతలు (మాలీవుడ్)
ఉత్తమ చిత్రం : మంజుమ్మల్ బాయ్స్'
ఉత్తమ దర్శకుడు: బ్లెస్సీ (ది గోట్ లైఫ్)
ఉత్తమ నటి : ఊర్వశి(ఉళ్లోళుక్కు)
ఉత్తమ విలన్ : జగదీష్(మార్కో)
ఉత్తమ సంగీత దర్శకుడు : దిబు నినన్ థామస్(ఏఆర్ఎం)
ఉత్తమ కమెడియన్ : శ్యామ్ మోహన్(ప్రేమలు)
ఉత్తమ నటుడు(క్రిటిక్స్) : ఉన్ని ముకుందన్(మార్కో)
ఉత్తమ నూతన దర్శకుడు: జోబూ జార్జ్(పని)
ఉత్తమ నూతన నటుడు(క్రిటిక్స్) : కేఆర్ గోకుల్(ది గోట్ లైఫ్)

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,